వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 30, మార్చి 2026 | 16 పేజీలు






# ఇష్టారాజ్యం!

## అధికారుల డిప్యూటేషన్ దందా..?

మల్లంపల్లిలో "పోస్టుల రాజకీయాలు"

ఏడాదిలో ఏడుగురు ఎంపీఓలు రాక పోకలు

ఎంపీఓల మార్పుల వెనుక "అధికార హస్తం"?

మండలంలో పరిపాలన గాలికి వదిలేశారని ప్రజల ఆరోపణలు...

మల్లంపల్లి ప్రభాత వార్త : కొత్తగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో అధికారుల తరచు మార్పులు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయి. మండలం ఏర్పడి ఏడాది పూర్తికాకముందే ఏడుగురు ఎంపీఓలు మారడం వెనుక అధికారుల ధన ప్రభావంతో కూడిన జోక్యం గట్టిగా ఉందనే చర్చలు జిల్లావ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయం ప్రారంభమైన కొద్దికాలంలోనే అధికారుల రాకపోకలు అధికమవడంతో పరిపాలన గాడి తప్పిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులు నిలిచిపోయి, ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2లో



# నోరు మెదపరేం..?

పీఏఓపై కాంట్రాక్టర్ దాడి పట్ల స్పందించని ఉద్యోగ సంఘాలు

సాటి ఉద్యోగిపై కార్యాలయం వేదికగా జరిగిన దాడిపై మౌనంగా ఉద్యోగ సంఘాలు

ఉద్యోగ సంఘాల వైఖరిపై జిల్లాలో విస్తృత చర్చ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి పే అండ్ అకౌంట్ అధికారి(పీఏవో) ఫణి భూషణ్ కశ్యప్‌పై కాంట్రాక్టర్ దాడిచేసిన విషయంలో ఉద్యోగ సంఘాలు వ్యవహరిస్తున్న విధానం జిల్లాలో చర్చనీయంశం అవుతుంది. ఈనెల 25వ తేదిన కార్యాలయం లోనే పీఏఓపై కాంట్రాక్టర్ వీరేందర్ దాడిచేసిన విషయం తెలిసిందే. ఉద్యోగుల సమస్యలపై నిత్యం గళమెత్తే ఉద్యోగ సంఘాలు పీఏవో వ్యవహారంలో స్పందించక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాడిచేసిన కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలు స్పందించేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం.

16లో

# కాసుల కక్కుర్తి ..!

## మానుకోటలో యథేచ్ఛగా అబార్షన్‌ల దందా



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో యదేచ్ఛగా అబార్షన్‌ల దందా కొనసాగు తుంది. రాష్ట్ర ప్రభుత్వం వైద్యులకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కొంతమంది వైద్యులు డబ్బులకు కక్కుర్తి పడి తల్లి గర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ తంతు కొనసాగుతుంది. ఇతర ప్రాంతాల నుండి వచ్చి మరీ పట్టణంలోని ఆసుపత్రుల్లో గర్భవిచ్ఛిత్తి చేయించుకోవడం విస్మయా నికి గురిచేస్తుంది. కొంతమంది ఆర్.ఎం.పిల ద్వారా వైద్యులను సంప్రదించి రాత్రికి రాత్రే గర్భాన్ని మాయం చేస్తున్నారు.

2లో



తల్లిగర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్న వైద్యులు.. డబ్బులకు కక్కుర్తి పడుతున్న పలువురు డాక్టర్లు

# అధికారుల డిప్యూటేషన్ దందా..?

### మల్లంపల్లిలో "పోస్టుల రాజకీయాలు"
### ఏడాదిలో ఏడుగురు ఎంపీఓలు రాక పోకలు
### ఎంపీఓల మార్పుల వెనుక "అధికార హస్తం"?
### మండలంలో పరిపాలన గాలికి వదిలేశారని ప్రజల ఆరోపణలు...

**మల్లంపల్లి ప్రభాత వార్త :** కొత్తగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో అధికారుల తరచు మార్పులు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయి. మండలం ఏర్పడి ఏడాది పూర్తికాకముందే ఏడుగురు ఎంపీఓలు మారడం వెనుక అధికారుల ధన ప్రభావంతో కూడిన జోక్యం గట్టిగా ఉందనే చర్చలు జిల్లావ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయం ప్రారంభమైన కొద్దికాలంలోనే అధికారుల రాకపోకలు అధికమవడంతో పరిపాలన గాడి తప్పిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులు నిలిచిపోయి, ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎంపీఓల డిప్యూటేషన్ల దందా..?

ఇప్పటికే మరో మండలంలో డిప్యూటేషన్‌లో ఉన్న అధికారిని మళ్లీ మల్లంపల్లికి ఎంపీఓ/ఎంపీడీవోగా నియమించడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఒకే అధికారి ఒకేసారి రెండు ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించడం ఏ నిబంధనల ప్రకారం జరిగిందని అధికార యంత్రాంగాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండేందుకు, సౌలభ్యం కోసం ఇలాంటి పోస్టింగ్‌లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత మండలాన్ని పక్కనబెట్టి, ఇతర ప్రాంతాల్లో బాధ్యతలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది.

### అధికారుల మార్పులు ఇలా....

జనవరి 30, 2025 నుండి ఏప్రిల్ 30, 2025 వరకు రహీముద్దీన్ ఎంపీఓగా బాధ్యతలు చేపట్టగా, మే1, 2025 నుండి జూలై15, 2025 వరకు హనుమంతరావు బాధ్యతలు నిర్వహించారు, జూలై 16, 2025 నుండి జూలై24, 2025 వరకు అనిత ఎంపీఓగా పనిచేయగా, సెప్టెంబర్ 25, 2025 నుండి అక్టోబర్ 13, 2025 వరకు రామకృష్ణ, అక్టోబర్14, 2025 నుండి డిసెంబర్122025 వరకు మళ్లీ రహీముద్దీన్, డిసెంబర్ 29, 2025 నుండి మార్చి11, 2026 వరకు అనిత, మార్చి 12, 2026 నుండి ప్రస్తుతం హనుమంతరావు ఎంపీఓగా కొనసాగుతున్నారు. తక్కువ కాలంలోనే ఇంత మంది అధికారుల మార్పులు చోటుచేసుకోవడం పరిపాలనపై ప్రభావం చూపుతోందని స్థానికులు చెబుతున్నారు.

### డిప్యూటేషన్లపై కొత్త అనుమానాలు....

గోవిందరావుపేట మండలంలో పూర్తిస్థాయి ఎంపీఓగా పనిచేస్తున్న రహీముద్దీన్ ప్రస్తుతం డిప్యూటేషన్‌పై ములుగులో బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలోనే, మళ్లీ డిప్యూటేషన్‌పై మల్లంపల్లి మండలానికి ఎంపీఓ, ఎంపీడీవోగా రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదివరకే డిప్యూటేషన్‌పై ఉన్న అధికారిని మరల మరో మండలానికి డిప్యూటేషన్‌పై పంపడం ఏ ప్రమాణాల ప్రకారం జరిగిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సొంత మండలమైన గోవిందరావుపేటను వదిలి జిల్లా కేంద్రం ములుగులోనే ఎక్కువగా ఉండటం, అదే సమయంలో మల్లంపల్లి బాధ్యతలు కూడా నిర్వహించడం పై పలు అనుమానాలకు దారితీస్తుంది.

### అధికారుల స్వార్థంతో పరిపాలన గాలికి..!

మండల కార్యాలయాలకు అధికారులు హాజరు కాకపోయినా అటెండెన్స్ నమోదు అవుతున్నదన్న ఆరోపణలు అనేకం ఉన్నాయి. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. మండలం ఏర్పడినప్పటి నుంచి ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించకపోవడం, అధికారులు మారుతూనే ఉండడం వల్ల పరిపాలనలో స్థిరత్వం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో చిన్న చిన్న పనుల కోసం కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### ఎంపీఓల మార్పుల వెనుక "అధికారిక హస్తం".

డిప్యూటేషన్ల వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీసి, మండల పరిపాలనను గాడిలో పెట్టాలని స్థానికులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నియామకాల్లో పారదర్శకత తీసుకురావాలని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. మల్లంపల్లిలో పోస్టుల రాజకీయాలు ముదిరి, ఎంపీఓల మార్పుల వెనుక అధికార దర్పమే డిప్యూటేషన్ల గోలకి కారణమైందనే ప్రచారం బాగా ఉంది. ఈ కారణంతోనే మల్లంపల్లి మండలంలో అధికారుల వరుస మార్పులకి రాజకీయ రంగు అంటుకుందన్న అపవాదు చర్చలు జిల్లాలో చెలరేగుతున్నాయి. ఏడాది పూర్తికాకముందే ఏడుగురు ఎంపీఓలు మారడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా, లేక అధికారులు తమ స్వార్థం కోసం కుర్చీలు మారుతున్నారా అనే ప్రశ్నలు అనేకం ఉన్నాయి.




## భద్రాద్రి దేవస్థానంలో సదస్యం, మహదాశీర్వచనం

### తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం, శనివారం రామయ్య పట్టాభిషేకం వైభవంగా జరిగాయి. ఈ తరుణంలో ఆదివారం సీతారాములకు సదస్యం, మహదాశీర్వచనం క్రతువులు శాస్త్రోక్తంగా అర్చకస్వా ములు, పారాయణదారులు, వేదపండితులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేవస్థానంలో ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలభోగ నివేదిన, హవనం, సేవాకాలం, బలిహరణం, మంగళాశాసనం, భద్రుని మండపంలో అభిషేకం, ఆరాధన, రాజభోగం, వేదస్వస్తి ఆరాధన వంటి కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులను ప్రత్యేక పల్లకీలో దేవస్థానం లోని ఆవరణంలో గల బేడామండపానికి భక్తుల జయజయ ధ్వానాలు, వేదమంత్రాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. విశ్వక్సే నపూజ, పుణ్యాహవచనం, మండపారాధన పూజల అనంతరం వేదపండ ితులు, అర్చకస్వాములు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వవే దం, దివ్యప్రబంధం వంటి వేదవిన్నపాలు జరిపి వేదాశీర్వచనంతో క్రతువును పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని హంసవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవను నిర్వహించారు. ఈ క్రతువును చూపిన భక్తులు మంత్రముగ్ధులై తన్మయత్వంతో పులకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్య నిర్వహణాధికారి కే. దామోదరరావు దంపతులు, సహాయ కార్యనిర్వ హణాధికారులు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని సత్కరించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వృద్ధుల బిల్లుకు ఆమోదం తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ , జవాబు దారితనం మరియు పర్యవేక్షణ బిల్లు ఆమోదం సందర్భంగా ఈ రోజు ఆదివారం అసెంబ్లీలో - సీఎం రేవంత్ రెడ్డి ని సత్కరించిన సంక్షేమ శాఖ అడ్లురి లక్ష్మణ్ కుమార్ తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధ బలం కల్పించే కీలక బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులు కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన "తెలంగాణ ఉద్యోగుల బాధ్యత - తల్లిదండ్రుల సంరక్షణ పర్యవేక్షణ బిల్లు-2026"ను వృద్ధుల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుచేసేలా ఈ చట్టం రూపొందించామని తెలిపారు. కుటుంబ విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో వాటికి చట్టబద్ధ బలం ఇవ్వడం అవసరమైందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, సామాజిక బాధ్యతతో ఈ బిల్లు సాధ్యమైందని కొనియాడారు. ఈ చట్టం అమలుతో వృద్ధులపై నిర్లక్ష్యానికి చెక్ పడటమే కాకుండా, వారి సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధుల గౌరవాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో బాధ్యతాయుత ధోరణిని పెంపొందించే దిశగా కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.






## కాసుల కక్కుర్తి ..!

### మానుకోటలో యథేచ్ఛగా అబార్షన్‌ల దందా
### తల్లిగర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్న వైద్యులు
### డబ్బులకు కక్కుర్తి పడుతున్న పలువురు డాక్టర్లు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో యదేచ్ఛగా అబార్షన్‌ల దందా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వైద్యులకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కొంతమంది వైద్యులు డబ్బులకు కక్కుర్తి పడి తల్లి గర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ తంతు కొనసాగుతుంది. ఇతర ప్రాంతాల నుండి వచ్చి మరీ పట్టణంలోని ఆసుపత్రుల్లో గర్భవిచ్ఛిత్తి చేయించుకోవడం విస్మయానికి గురిచేస్తుంది. కొంతమంది ఆర్.ఎం.పిల ద్వారా వైద్యులను సంప్రదించి రాత్రికి రాత్రే గర్భాన్ని మాయం చేస్తున్నారు. గర్భ విచ్ఛిత్తి సమయంలో ఆసుపత్రిలో ఎలాంటి పేర్లు నమోదు చేయకుండా ఆసుపత్రిలో చేర్పించుకొని రాత్రి సమయాల్లో గర్భవిచ్ఛిత్తి చేసి మరుసటి రోజు ఉదయానికల్లా పెషంట్‌ను ఇంటికి పంపిస్తున్నట్లు సమాచారం. అబార్షన్ సమయంలో ఒక్కొక్కరి దగ్గర ఒక్కో రేటు మాట్లాడుకొని గర్భవిచ్ఛిత్తికి పాల్పడుతున్నారు. పట్టణంలోని పలు ఆసుపత్రుల్లో ప్రతి రోజు కనీసం ఒక్కటైనా అబార్షన్ చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో గర్భ విచ్ఛిత్తి చేసిన మహిళకు రక్తస్రావం అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళలు రకరకాల కారణాలతో అబార్షన్‌లు చేయించుకుంటున్నారని ఇదే అదునుగా బావించిన వైద్యులు వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా సంబందిత ఇట్టి విషయంపై చొరవ చూపి గర్భవిచ్ఛిత్తికి పాల్పడుతున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కొరుతున్నారు.

### డియంహెచ్‌వో వివరణ:

పట్టణంలో జరుగుతున్న అబార్షన్‌లపై డియంహెచ్‌వో డాక్టర్ రవిరాథోడ్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు ఇలాంటి విషయాలు తమ దృష్టికి రాలేదని అకారణంగా అబార్షన్‌లు చేసినట్లు రుజువైతే ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనుకాడబోమని తెలిపారు.

## నోరు మెదపరేం....?

### పీఏఓపై కాంట్రాక్టర్ దాడి పట్ల స్పందించని ఉద్యోగ సంఘాలు
### సాటి ఉద్యోగిపై కార్యాలయం వేదికగా జరిగిన దాడిపై మౌనంగా ఉద్యోగ సంఘాలు
### ఉద్యోగ సంఘాల వైఖరిపై జిల్లాలో విస్తృత చర్చ

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి పే అండ్ అకౌంట్ అధికారి(పీఏవో) ఫణి భూషణ్ కశ్యప్‌పై కాంట్రాక్టర్ దాడిచేసిన విషయంలో ఉద్యోగ సంఘాలు వ్యవహరిస్తున్న విధానం జిల్లాలో చర్చనీయంశం అవుతుంది. ఈనెల 25వ తేదిన కార్యాలయం లోనే పీఏఓపై కాంట్రాక్టర్ వీరేందర్ దాడిచేసిన విషయం తెలిసిందే. ఉద్యోగుల సమస్యలపై నిత్యం గళమెత్తే ఉద్యోగ సంఘాలు పీఓవో వ్యవహారంలో స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాడిచేసిన కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలు స్పందించేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. దాడికి సంబంధించి జిల్లాలో ఉన్న ఉద్యోగ సంఘాలు కనీసం ఖండించకపోవడం ఉద్యోగుల్లో నిస్తేజంను కల్గిస్తుంది. ఉన్నతాధికారిపై జరిగిన దాడినే ఖండించలేని ఉద్యోగ సంఘాలు సామాన్య ఉద్యోగులకు ఆపద తలెత్తితే ఇంకా చేస్తాయని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మరోవైపు తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో సభ్యుడిగా ఉన్న పీఏఓ ఫణిభూషణ్ కశ్యప్‌పైనే దాడి జరిగితే ఇప్పటివరకు ఖండించకపోవడం ఏంటానే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కలెక్టర్‌ను కలిసి చేతులు దూలుపుకున్న సంఘం నేతల వ్యవహారశైలిపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మరి ఇప్పటికైన ఉద్యోగ సంఘాలు పీఏఓ వ్యవహారంలో స్పందిస్తాయో లేక తమకేం పట్టనట్లు వ్యవహరిస్తాయే చూడాలి. మరోవైపు పీఏఓ ఫణి భూషణ్ కశ్యప్‌పై కాంట్రాక్టర్ వీరేందర్ దాడిచేసిన ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరా తీసినట్లు సమాచారం. దాడికి గల కారణాలను వ్యక్తిగత సిబ్బంది వద్ద అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

# మన్ కీ బాత్ఖి కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు

**నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త**

పట్టణంలోని సర్వాపురం 179వ బూత్‌లో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ 132వ ఖిమన్ కీ బాత్ఖి కార్యక్రమాన్ని నర్సంపేట బిజెపి నాయకులు వీక్షించారు. దేశ ప్రజల విజయాలు, సామాజిక మార్పు, నవభారత ఆశలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం, యువత, రైతులు,మహిళల స్ఫూర్తిదాయక కథనాలను హైలైట్ చేస్తూ సమష్టి కృషితో సాధించగల అభివృద్ధిని నొక్కి చెప్పరు. 132వ ఎపిసోడ్ యొక్క ముఖ్యాంశాలు సామాజిక స్ఫూర్తి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల విజయ గాథలు, కష్టపడి పైకొచ్చిన



వారి కథలను ప్రధాని పంచుకున్నారు.ప్రజా భాగస్వామ్యం పౌరుల నుండి సేకరించిన సూచనలు, ప్రశ్నలకు ఆయన ఈ వేదిక ద్వారా సమాధానాలిస్తూ ప్రజాస్వామ్య బలోపేతంలో వారి పాత్రను అభినందించారు.నిర్మాణాత్మక మార్పు నవభారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, యువత యొక్క ఆవిష్కరణలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు.




ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జూలూరు మనీష్ గౌడ్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ పోనుగోటి రవీంద్ర చారి, పొదిళ్ల రాంచందర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

## -జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ

**నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీకి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని దేశంలో బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణకు కరువైందని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజెపి పార్టీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకవైపు మహిళలకు గౌరవం ఇవ్వాలని



మాట్లాడుతుంటే దేశంలో మహిళలకు రక్షణ కరువవుతుందన్నారు. మహిళలపైన జరుగుతున్న అరాచకాల మీద మాత్రం పెదవి విప్పని మహిళా మంత్రులు బేటి బచావో, బేటి పడావో, కార్యక్రమం ప్రారంభించినప్పుడు 100 కోట్ల పైన ప్రకటనలకు ఖర్చు చేశారని అన్నారు. దేశంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగినప్పుడు, ఆడబిడ్డలపై దాడులు జరుగుతుంటే చూస్తూ నోరు విప్పని బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజర్ సెక్రటరీ కోతి మమత, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, చెన్నారావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, దుగ్గొండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బుర్రి సునీత, సంగెం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురం సాంబలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవినేని జ్యోతి, గద్ద జ్యోతి, కల్పన, నల్ల శాంత, ఎండి హసీనా, తదితరులు పాల్గొన్నారు.

# భర్త వేధింపులు తాళలేక రెండేళ్ల కుమారుడుతో తల్లి ఆత్మహత్య

**వర్ధన్నపేట/మార్చి 29 ప్రభాత వార్త**

అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక తల్లి ,రెండేళ్ల కుమారునితో కలిసి ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కాట్రాయాలలో కన్నీరు పెట్టించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కట్ర్యాల కు చెందిన మేకల లింగాలు దంపతుల చిన్న కుమార్తె కళ్యాణి (30) నీ నాలుగేళ్ల క్రితం స్టేషన్ గన్ పూర్ కు చెందిన కామిండ్ల హరీష్ కు ఇచ్చి వివాహం చేశారు. హరీష్ మామ్నూర్ ఫోర్త్ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. వీరికి రెండేళ్ల కుమారుడు శ్రేయాన్స్ కూడా ఉన్నాడు. వివాహ సమయంలో అల్లునికి కొంత కట్నం తో పాటు లక్షల విలువైన ప్లాటు కూడా అప్ప జడీప్, అదనంగా బంగారం ఇచ్చి వివాహం చేశారు. వీరు రంగశాయిపేట కిరాయి తీసుకుని ఉంటున్నారు. అదనపు కట్నం



కోసం ఇంట్లో గొడవలు ప్రారంభమయ్యాయి. అత్తమ్మ వాళ్ళు అల్లునికి సరిది చెప్పారు. ఇదే క్రమంలో శనివారం మరోసారి గొడవ జరగడంతో కట్ర్యాల పొలం వద్ద కు నడుచు కుంటూ వెళ్తూ దారిలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలో రెండేళ్ల కుమారుడు శ్రేయాన్స్ తో కలిసి దూకి ఆత్మహత్య కు పాల్పడింది. తల్లి కొడుకు మృతదేహాలను బయటకు తీయడానికి ఎస్డిఆర్ఫ్ 4వ బెటాలియన్ మమునూర్ 21 మంది సిబ్బంది తో కూడిన బృందం స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి 8 గంటల గా వెతుకులాడగా తల్లి కొడుకుల మృతదేహం కుమ్మరిగూడెం శివారులో లభ్యమయ్యాయి. కొడుకు శ్రేయన్స్ ను తన చున్నితో కట్టుకొని దుకినట్టుగా తెలుస్తుంది. ఈ సంఘటన గ్రామంలో. ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కంట తడి పెట్టించింది.తల్లి కొడుకుల మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందించనున్న పోలీసులు తెలిపారు.

# వరంగల్ 2 డిపో లో ఎలక్ట్రికల్ బస్సు దగ్ధం

## బ్యాటరీ డామేజ్ అయి బస్సులో తీవ్రమైన మంటలుమంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**హన్మకొండ టౌన్ మార్చి 29, ప్రభాతవార్త,**

:వరంగల్ 2 డిపోలో ఆదివారం తెల్లవారుజామున ఎలక్ట్రికల్ బస్సు బ్యాటరీ లో నుండి తీవ్రమైన మంటలు వచ్చాయి. బస్సు ను ఛార్జింగ్ పెట్టి వాషింగ్ కొరకు తీసుకెళుతున్న క్రమంలో బ్యాటరీ డామేజ్ అయి బ్యాటరీ నుండి



మంటలు వచ్చాయని డిపో మేనేజర్ రవిచందర్ తెలియజేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలు అదుపు చేశారు అని అన్నారు. అయితే బస్సు



సుమారు 70 శాతం దగ్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో అక్కడున్న ఆర్టీసీ సిబ్బందికి ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఎలక్ట్రికల్ బస్సుల మేనేజర్ యువతేజ ప్రభాతవార్తకు తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

# నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు



**దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త**

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఉమ్మడి జిల్లా మేనేజర్ అమ్మిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో రైతు చల్ల మంజుల గోపాల్‌రెడ్డి మొక్కజొన్న పంటలో విమల్‌సీడ్ జాకీ కంపెని ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. ఈ విత్తనం విత్తితే మొక్కజొన్న పంట ఏపుగా పెరిగి ఎర్రటి గింజ బెండు చివరి దాక గింజలు ఉంటాయన్నారు. అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఎకరానికి 40 నుండి 45 క్వింటాలు వస్తాయన్నారు. అనంతరం రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రైతు దంపతులను శాలువాలతో సన్మానం చేశారు. ఈ క్షేత్రీయ ప్రదర్శనలో 300మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ ఫర్టిలైజర్ డీలర్ చల్లా నర్సింహారెడ్డి, చల్లా ప్రవీణ్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

**దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త**

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గిర్నిబావిలో ఆదివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పీజీతండాకు చెందిన లావుడ్య తిలకయ్య నర్సంపేట నుండి గిర్నిబావికి వస్తున్నాడు. పెట్రోల్ పోసుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో నర్సంపేట నుండి మరో ద్విచక్ర వాహనంపై వరంగల్‌కు వెళుతున్న క్రమంలో గిర్నిబావి సమయంలో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తిలకయ్యకు తీవ్ర గాయాలై కాలు విరిగిందన్నారు. 108వ వాహనం ద్వారా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరళించారన్నారు.

# ఏసీపీ సారంగపాణిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త**

. వైరా పోలీస్ అడిషనల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సారంగపాణిని తల్లాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం కలిశారు. వైరాలోని ఏసీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో వారు మాట్లాడి గతంలో తల్లాడలో పనిచేసిన పలు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, గడల రాంప్రసాద్, మేడి కృష్ణ ఉన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్వాయిపేట సర్పంచ్

### లంగారి రాజు పారిశుద్ధ్యం, త్రాగునీరుపై పాధాన్యత

### ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లకు పారదర్శకత...

### రోడ్లు, డ్రైనేజీలో మార్పుకు వాగ్దానం..

### వేసవి నీటి ఎద్దడి నివారణకు చర్యలు...

### ఐదేళ్లలో సౌకర్యాలతో నిండిన గ్రామం

### ప్రభాతవార్త ఇంటర్వ్యూలో సర్పంచ్ ఆశయాలు...!



**పలిమెల, మార్చి 29, ప్రభాతవార్త** మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీ నందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామంలోని మౌలిక సదు పాయాల కల్పన మరియు ప్రభుత్వ పథకాల అమలుపై తన కార్యాచరణను ప్రకటించారు. ఆదివారం రోజున వార్తపత్రిక సర్పంచ్ తో జరిగిన ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. రాబోయే ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రశ్న:** గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడానికి మీ ప్రణాళిక ఏంటి? ముఖ్యంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఎలా బాగు చేస్తారు..? **సర్పంచ్ సమాధానం:** ముందుగా గ్రామంలోని ప్రతి వీధిలో చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరిగేలా చూస్తాను. మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి, నీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ పనులకు నిధులు కేటాయిస్తాం. స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాన్ని రోగాల బారి నుండి కాపాడటమే నా మొదటి ప్రాధాన్యత.

**ప్రశ్న:** వేసవి కాలం వస్తోంది, గ్రామస్తులకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

**సర్పంచ్ సమాధానం:** గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నాం. పైపులైన్ లీకేజీలను అరికడతాం. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందేలా చూస్తాం. అవసరమైన చోట కొత్త బోర్లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

**ప్రశ్న:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం అసలైన లబ్ధిదారులకు అందేలా మీరు ఎలాంటి పారదర్శకత పాటిస్తారు?

**సర్పంచ్ సమాధానం:** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి రాజకీయం ఉండదు. గ్రామసభ ద్వారా నిజమైన నిరుపేదలను, సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారిని గుర్తించి జాబితా తయారు చేస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు దక్కేలా అధికారులతో సమన్వయం చేసుకుంటాను.

**ప్రశ్న:** వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాలు అందరికీ సకాలంలో అందుతున్నాయా..? అందని వారి కోసం మీరేం చేస్తారు...?

**సర్పంచ్ సమాధానం:** పెన్షన్ల పంపిణీ ప్రతి నెల ఒకటో తారీఖునే జరిగేలా పర్యవేక్షిస్తున్నాను. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన పెన్షన్లను పునరుద్ధరించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాము . కొత్తగా అర్హత పొందిన వారికి వెంటనే దరఖాస్తు చేయిస్తాం.

**ప్రశ్న:** గ్రామంలోని అంతర్గత రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వీటిపై మీ కార్యాచరణ ఏమిటి?

**సర్పంచ్ సమాధానం:** గ్రామంలోని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడమే నా లక్ష్యం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే దారులను బాగు చేయిస్తాం. నిధుల కోసం ఎమ్మెల్యేని, కలెక్టర్ ని కలిసి ప్రత్యేక గ్రాంట్లు తీసుకురావడానికి కృషి చేస్తాను.

**ప్రశ్న:** చివరగా, మీ ఐదేళ్ల పదవీ కాలం ముగిసేసరికి మీ గ్రామాన్ని ఎలా చూడాలనుకుంటున్నారు..?సర్పంచ్ సమాధానం: నా గ్రామం అన్ని సౌకర్యాలతో కూడిన ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దబడాలి. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో నా వంతు కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదేవపూర్ బీసీ హాస్టల్ సందర్శన..

### అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..!

### పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టని హాస్టల్ వార్డెన్..!?

### మధ్యాహ్నం భోజనం పెట్టండి సార్ అని అడిగిన పెట్టని హాస్టల్ వార్డెన్..!

### తక్షణమే హాస్టల్.. వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్..



**మహాదేవపూర్, మార్చి 29, ప్రభాతవార్త** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాదేవపూర్ మండలంలోని బీసీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులకు సంబంధించి 35 మంది పైన విద్యార్థులు ఉన్నారని కనీసం విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.కేవలం రెండు బాత్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని, వీటన్నింటి సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఇలా ఉంటే. పదవ తరగతి విద్యార్థుల సమస్యల కు సంబంధించి పరీక్షలు నడుస్తున్న సమయంలో విద్యార్థులు పరీక్షలు రాసి హాస్టల్ వచ్చి భోజనం చేయాల్సి ఉందన్నారు. కానీ ఆ విద్యార్థులకు సంబంధించి మధ్యాహ్న భోజనం పెట్టనటువంటి హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.ఈ సమస్యలను నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మాకు ఇచ్చినటువంటి సమాచారానికి సంబంధించి ఎగ్జామ్స్ కి వెళ్లి హాస్టల్ కి వచ్చి ఆకలితో ఖాళీ కడుపుతో పడుకోవలసిన పరిస్థితి ఉందంటున్నట్లు పేర్కొన్నారు. మాకు మధ్యాహ్న భోజనం పెట్టండి సార్ అని అడిగిన కానీ పెట్టనటువంటి వార్డెన్ సార్ ని తక్షణమే సస్పెండ్ చేయాల్సిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భూపాలపల్లి జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పైన బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిణితో మాట్లాడడం జరిగిందని తెలిపారు. బాత్రూమ్స్ గాని తలుపులు గాని కిటికీలు గాని వీటన్నింటికీ పూర్తిస్థాయిలో బాగు చేయడానికి నాలుగు నెలల క్రితం 6 లక్షల పండు రిలీజ్ అయిందని మా దృష్టికి తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ఈ సమస్యలను లోతుగా పరిశీలించిన తర్వాత చూస్తే హాస్టల్లో కేవలం అక్కడక్కడ మాత్రమే సిమెంట్ కొట్టి ఉన్నదని, హాస్టల్ గ్రౌండ్ లో ఉన్నటువంటి చెత్తాచెదారన్ని క్లీన్ చేయడం జరిగిందన్నారు. కానీ విద్యార్థులకు సంబంధించి బాత్రూమ్స్ గాని తలుపులు గాని కిటికీలు గానీ ఏలాంటి పని జరిగనట్టు హాస్టల్లో కనబడడం లేదని తెలిపారు. తక్షణమే ఎవరైతే కాంట్రాక్టు ఉన్నారో వారి పైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నటువంటి హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధుల నుంచి తొలగించా ల్సిందిగా డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలన్నింటినీ పరిష్క రించని యెడల విద్యార్థులతో కలిసి అనేక పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

# నేడు కాటారం పీహెచ్ సీలో బాలికలకు ఉచిత హెచ్ పీవి వ్యాక్సినేషన్

### పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక

**కాటారం, మార్చి 29, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు బాలికల కోసం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం కానుందని పీహెచ్సీ వైద్య అధికారిని డాక్టర్ మోనిక తెలిపారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని, మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో కీలకం అని అన్నారు. 15 ఏళ్లలోపు బాలికలు మాత్రమే ముఖ్యంగా 07/03/2011 నుండి 08/03/2012 మధ్య జన్మించిన వారు ఈ టీకా వేయించుకోవడానికి అర్హులన్నారు. టీకా వేయించుకునే బాలికలు తప్పనిసరిగా ఉదయం అల్పాహారం (టిఫిన్) లేదా భోజనం చేసి ఉండాలన్నారు. బాలికలు తప్పనిసరిగా తమ తల్లిదండ్రులతో కలిసి రావాలని తెలిపారు. వెంట ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మండలంలోని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మోనిక కోరారు.




# నేతకాని సమాజ అభ్యున్నతికి అంకితభావంతో ముందుకు నేతకాని సేవ ఫౌండేషన్

కాటారం, మార్చి 29, ప్రభాతవార్త



సమాజ అభివృద్ధికై సంక్షేమం లక్ష్యంగా నేతకాని సేవ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఫౌండేషన్ అధ్యక్షుడు కుమ్మరి అశోక్, కార్యదర్శి గంట దేవదాస్ తెలిపారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేతకాని ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన పేద నేతకాని కుటుంబాలకు విద్య, వైద్యం రంగాల్లో ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు. యువత విద్యలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేతకాని సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరువ కావడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, సమాజానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దుర్గం సాగర్ బాబు నేత, ఉపాధ్యక్షులు గాలి సడువలి, గోగుల రాజేష్, కార్యదర్శులు బీరెల్లి రాజయ్య, డోంగిరి రవి, సలహాదారులు గంట సమ్మయ్య, కొండగొర్ల రామ్ నారాయణ, ప్రచార కార్యదర్శులు కొండా రామ్, బీరెల్లి మహేష్ తదితరులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నేతకాని కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షర వెలుగుల దిశగా అడుగులు

### ఉల్లాస్ తో నిరక్షరాస్యత నిర్మూలన..

### వేలిముద్రల నుంచి సంతకాల వైపు..

### ఉల్లాస్ శిక్షణతో సామాజిక మార్పు...

**కాటారం, మార్చి 29, ప్రభాతవార్త** సమాజంలో నిరక్షరాస్యతను తరిమికొట్టి, ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్స్టాండింగ్ ౖ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్ ఉల్లాస్) కార్యక్రమం మండలంలో విజయ వంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం మండలం లోని వివిధ గ్రామాల్లో అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు. నిరక్ష రాస్యులుగా ఉండి కేవలం వేలిముద్రలకే పరిమితమైన వారిని గుర్తించి, వారికి రాత్రి సమయాల్లో గంట చదువు నేర్పించేలా ఈ కార్య క్రమాన్ని రూపొందించారు. శిక్షణ పొందిన అభ్యర్థుల సామర్థ్యాన్ని పరిశీ లించేందుకు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పరీక్షలు నిర్వహించారు. మండలంలోని బయ్యారం, అంకుశాపూర్, ఇబ్రహీంపల్లి, చింతకాని గ్రామాలకు చెందిన సుమారు 200 మంది మహిళా సంఘాల సభ్యులు ఈ పరీక్షకు హాజరయ్యారు. వేలిముద్రల స్థాయి నుంచి తమ పేర్లు తామే రాసుకునే స్థాయికి చేరడంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సమాజం లో ప్రతి ఒక్కరూ విద్యావంతులు అయినప్పుడే అభివృద్ధి సాధ్య మని, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు గొప్ప అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ పరీక్షా కార్య క్రమాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు. వీరితో పాటు సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి మరియు వీఓఏలు పాల్గొని అభ్యర్థులను ప్రోత్స హించారు.



## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బచ్చన్నపేట మండలంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలమధ్య పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 44ఏళ్ల క్రితం అధికారం కొందరి చేతుల్లోనే ఉన్న సమయంలో ఎన్టీఆర్ పార్టీ స్థాపించి కేవలం 9నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. మహిళల భద్రతకోసం కఠినమైన చట్టాలు తెచ్చిన చంద్రబాబును నవ అంబేద్కర్‌గా ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుసంఘం నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి, సత్తయ్య, అబ్బాస్, భాస్కర్, కొమురయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం అక్షరాస్యత కోసమే ఉల్లాస్ పథకం



**దేవరుప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :**

వందశాతం అక్షరాస్యత సాధించడం కోసమేఉల్లాస్ పథకమని మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతి అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు ప్రభుత్వ పాఠశాలలో నిరక్షరాస్యులకు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షకేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉల్లాస్ పథకం ద్వారా చదువురాని నిర్లక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ పథకంలో 15ఏళ్ల నుండి 60ఏళ్ల వరకు ఉన్నవారు చదువుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పరీక్షకు 50మంది నిరక్షరాస్యులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం జోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో ఉచిత వైద్యశిబిరం

**దేవరుప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :**



దేవరప్పుల మండలంలోని సీతారాంపురం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 300 మందికి వైద్య వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. జనగామ పట్టణానికి చెందిన ప్రీతి ఫర్టిలిటీ సెంటర్ అండ్ ఉమెన్స్ క్లినిక్ డాక్టర్ ప్రీతి దయాల్, హైదరాబాద్ రెయిన్బో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎలకొండ నవీన, స్టాఫ్ కలిసి వైద్య సేవలు అందించారు. ఈ సందర్బంగా సీతారాంపురం గ్రామ పంచాయతీకి ఎలకొండ యాదగిరి, (నీటి పారుదల రిటైర్డ్ ఇంజనీర్ ) ఫ్రీజర్ బాక్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎలకొండ యాదగిరి, కుటుంబ సభ్యులని సీతారాంపురం హెల్త్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య, ట్రస్ట్ సభ్యులు, గ్రామపెద్దలు బస్వ వెంకన్న, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్స్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన సిఏ ఫైనల్ పాస్ అయిన నల్లగొండ శేషు, అడ్జస్టబుల్ బైక్ సైడ్‌స్టాండ్ ని కనిపెట్టి ఢిల్లీలో ఫైనల్ సెలక్షన్ కి అర్హులైన గరిడే అక్షితలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య, వైస్ చైర్మన్ డాక్టర్ హనుమాజీ, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీష్, కోశాధికారి ఆవుల రాజు, సంయుక్త కార్యదర్శులు బస్వ నాగరాజు, పుప్పాల సోమేశ్వర్, పోరండ్ల మహేందర్, కట్కూరి వెంకటేష్, వార్డ్ మెంబెర్స్ హరీష్, బస్వ మహేష్, ఎలకపల్లి నాగరాజు, గ్రామ పెద్దలు బస్వ సోమయ్య, బస్వ రామచందర్, కట్కూరి సత్తయ్య, నల్లగొండ శ్రీనివాస్, బస్వ రవీందర్, గరిడే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉల్లాస్ కార్యక్రమం



**నర్మెట, మార్చి 29 ప్రభాతవార్త :**

ఉల్లాస్ వంటి కార్యక్రమాలతో మహిళలు ఆత్మవిశ్వాసంతో పెంపొందితుందని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. కార్యక్రమంలో భాగంగా నర్మెట మండలంలోని ఆయా గ్రామాలలో మహిళలకోసం ఆదివారం పోటీపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో ముందడుగు వేయాలన్నారు. అధికారులు పోటీపరీక్షలకు అవసరమైన ఏర్పాటు చేశారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గోపగోని శ్రీధర్‌గౌడ్, మహిళా సంఘాలు పరీక్షలు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**రఘునాథపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 2015-16బ్యాచ్‌కు చెందిన టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు కేతిడి నరసింహారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ డ్యాగల రాజశేఖర్, ఉప సర్పంచ్ బోనాష్ కొమురయ్య, ఉపాధ్యాయులు బి.యశ్వంత్, వి.ఆంజనేయులు, బి.అశోక్, యు.నాగరాజ్, వి.శ్రీనివాస్, ఆర్.నర్సింగరావు, స్కూల్ ఆయా మద్దెల సురేఖ విద్యార్థులు సాదరంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ శ్రేణులు



**దేవరుప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బాషిపాక ఐలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు, ఉప సర్పంచ్ నక్క రేణుక కొమురయ్య, నాయకులు సుడిగెల హనుమంతు, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, పడమటింటి చిన్న కొమురయ్య, భాషిపాక ఉప్పలయ్య, భాషిపాక సతీష్, పడమటింటి బాల నరసయ్య, జేరిపోతుల సాయిలు, కాశబోయిన యాకయ్య, సుడిగెల తిరుపతి, భాషిపాక కుమార్, మునగాల లక్ష్మీనారాయణ, బండి కొండయ్య, జేరిపోతుల ప్రభాకర్, భాషిపాక సోమయ్య, నక్క అంజయ్య, భాషిపాక యాదయ్య, పడమటింటి ఎల్లయ్య, పడమటింటి బిక్షపతి, భాషిపాక అశోక్, భాషిపాక ఐలయ్య, పడమటింటి నరసయ్య, పడమటింటి ఎల్లయ్య, పడమటింటి పోశయ్య, మద్దెబోయిన అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## హరే రామ, హరే కృష్ణ నామ జపంతో మర్మోగిన రాజాపేట

**రాజాపేట, మార్చి 29, ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం నగర సంకీర్తన అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైన నగర సంకీర్తన ప్రధాన వీధుల గుండా హరే రామ హరే కృష్ణ నామ జపంతో కొనసాగింది. పుట్ట హనుమాన్ ఆలయం తో పాటు పలు దేవాలయాల దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. నంగునూరు జగదాంబ, రేపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత, బోగ లత, పరమేశ్వరి, చామకూర అరుణ, నాళ్ల శేఖర్, నంగునూరు రాజు, డాక్టర్ బోగ జ్ఞానేందర్, సట్టు నాని, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సాముహికంగా భావానంద అష్టకం పఠించారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా బాలరాజు

**.. రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త**

రాజపేట మండలం సోమారం గ్రామ కురుమ సంఘం అధ్యక్షులుగా చిన్నం బాలరాజును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు పెద్ద కురుమ పుప్పాల పెద్దిరాజు, సెల్వోజి పుప్పాల నర్సయ్య,కుల సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా పుప్పాల సత్తయ్య,గౌరవ సలహాదారుడు బండ లింగయ్య,ప్రధాన కార్యదర్శిగా పుప్పాల సిద్దులు,కార్యదర్శిగా పుప్పాల శ్రీకాంత్,కోశాధికారిగా బండ నరేష్,కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు .చౌదరపల్లి సిద్దులు,కర్రే బీరప్ప,పుప్పాల కాంత్ కుమార్,చిన్నం మహేష్,పుప్పాల మహేష్,పుప్పాల శివకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిన్నం బాలరాజు మాట్లాడుతూ కురుమ సంఘం మరింత అభివృద్ధి చెందేలా,సభ్యుల ఐక్యత పెరిగి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తానని, సంఘం వ్యవస్థ కోసం అహర్నిశల కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కుల సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులు బాలరాజును కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ అభినందించారు.

## రాజాపేట లో వీర హనుమాన్ విజయాత్ర

**రాజాపేట, మార్చి 29, ప్రభాతవా ర్త**



రాజాపేట మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రాజాపేట మండల ప్రఖండ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహక బృందం తెలిపారు. ఆదివారం ఏకాదశి పర్వదినం రోజున శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆహ్వాన పత్రాలకు ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఉదయం 9 గంటలకు రాజపేటలోని వివేకానంద చౌరస్తా నుండి విజయ యాత్ర ప్రారంభం అవుతుందని గాంధీ చౌరస్తా అంబేద్కర్ నగర్ శివాజీ చౌరస్తా నెహ్రు నగర్ నుండి గ్రామపంచాయతీ వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు భక్తులు హనుమాన్ మాల ధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు వీహెచ్ పి అధ్యక్షులు డాక్టర్ బోగ జ్ఞానేందర్ సట్టు నాని లు ఉప్పల రమేష్ నంగునూరు రాజు కూనూరు బిక్షపతి లకు ఆహ్వాన పత్రాలు అందజేశారు.

## హైకోర్టు అడ్వకేట్ వెంకట్ యాదవ్ సన్మానం..

**ఆలేరు మార్చి 29,ప్రభాతవార్త :**

హైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్, సీనియర్ న్యాయ వాది,పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి, చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్బంగా ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ,ఆలేరు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం కలుసుకొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవా ని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు.

# అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలి

అసైన్మెంట్ ద్వారా సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాలు మంజూరు చేయాలి...

జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

దొఏజెన్సీలో సాదా బైనామా జీవో తో గిరిజనేతరులకి భూమి పై హక్కు కల్పించ వద్దు...

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర హాజరై మాట్లాడుతూ. ఐదవ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై ఆదివాసులకే పూర్తి హక్కు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీవో వెంటనే అమలు చేసి, అసైన్మెంట్ కు వీలైన ప్రభుత్వ భూములపై అర్హత కలిగిన ఆదివాసులకు ఆ భూమి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 76 సాదా బైనామా లోసుగులను తెలుసుకొని గిరిజనేతరులు ఆదివాసి భూములను విక్రయాలు జోరుగా చేస్తున్నారని ధ్వజమెత్తారు,ఏజెన్సీ ప్రాంతంలో సాదా బైనామా జీవో 76 కి



గిరిజనేతరులకు నిబంధనలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.1996 సం"లో ఆదివాసీలకు పట్టాలు కొంతమందికి మాత్రమే అసైన్మెంట్ చేశారని అప్పటినుండి నేటి వరకు అసైన్మెంట్ జీవో తీసుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ లో రెవెన్యూ అధికారులు గిరిజనేతరుల దగ్గర నుండి ముడుపులకు ఆశపడి ప్రభుత్వ భూములు గిరిజనేతరులకు హక్కు పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సాదా బైనామ జీవో76 తో గిరిజనేతర్లకు భూములపై హక్కు కల్పించొద్దని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీఓ వెంటనే విడుదల చేసి,ఆదివాసి సాగు చేస్తున్న భూములకు హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమరంభీమ్ కాలని ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చదువులతో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి

సర్పంచ్ భాషబోయిన పోషాలు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ఉన్నతమైన చదువుతోపాటు ఉన్నతమైన ఉద్యోగం సంపాదించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ భాష బోయిన పోషాలు ఆకాంక్షించారు. ఆదివారం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైకానీ అనూష ఇటీవలే డాక్టరేట్ పట్టా



పొందిన సందర్భంగా అనూషను సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోశాలు మాట్లాడుతూ గ్రామ యువత చెడు మార్గాలకు వెళ్లకుండా చదువులో రాణిస్తూ ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడి భవిష్యత్ తరాలకు మార్గ దర్శకంగా ఉండాలని సూచించారు.అలాగే గత మూడు సంవత్సరాలుగా తమ గ్రామానికి కార్యదర్శిగా సేవలందించి బదిలీపై వెళ్తున్న కందికొండ రమేష్ ను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి నరసయ్య, గ్రామస్తులు బై కానీ రాజయ్య వార్డు మెంబర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వల్లభనేని శ్రీనివాస్ సహకారంతో,, మండల పార్టీ అధ్యక్షుడు, జంపాల సత్య నారాయణ ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ, 44 వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నందమూరి తారకరామారావు చిత్రపటానికి, మండల పార్టీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ పూలమాల వేయగా, మండల పార్టీ సీనియర్ నాయకుడు, వల్లభనేని శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టారు, అనంతరం స్వీట్లు పంచి పెట్టారు, ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు, మల్లికార్జున రావు, మేక వెంకటేశ్వరరావు, స్వామి, బొబ్బ కోటయ్య, సదానందం, మల్లయ్య, బాపేశ్వరరావు, సాంబశివరావు, మరియు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మంగపేటలో ఘనంగా ఎన్ టీఆర్ విగ్రహావిష్కరణ.

పార్టీ జెండా ఆవిష్కరించిన భవనం శ్రీనివాస్ రెడ్డి.



మంగపేట మార్చి29, ప్రభాతవార్త. మంగపేట మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ వద్ద గల టిడిపి పార్టీ కార్యాలయం సంబంధించిన స్థలం వద్ద జాతీయ పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షులు భవనం శ్రీనివాస్ రెడ్డి, పార్టీకి సంబంధించిన నాయకులు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్ లో గల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణను పచ్చా శేషగిరిరావు, సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ విగ్రహ నిర్వహణ కమిటీ ధన్యవాదాలు తెలిపినారు.

## ములుగు వార్త

# కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి-గిరివాణి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.



జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి- గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ప్రతి సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారంలో నిర్వహించే గిరివాణి కార్యక్రమాన్ని ఈ నెల 30న ప్రత్యేకంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అర్జీలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

# ములుగులో మున్నూరు కాపు సంఘానికి నూతన కమిటీ

ములుగు ప్రభాత వార్త,



ములుగు శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సంఘానికి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్టమ్మ సమీపంలోని బండారి హరినాథం మామిడి తోటలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడిగా పిట్టల మధుసూదన్ పటేల్, ఉపాధ్యక్షుడిగా అనుమూల సురేష్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా పొడాల ఓం ప్రకాష్ పటేల్, కోశాధికారిగా సముద్రాల రఘు పటేల్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా గుండ్రతు జయాకర్, రాణా ప్రతాప్, సూర రఘు, గుండ బిక్షపతి తదితరులను ఎంపిక చేశారు.నూతన అధ్యక్షుడు పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ సంఘ బలోపేతం, సంస్కరణలు, సభ్యుల సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 95 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

మిషన్ భగీరథ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలోని 99 రోజుల ప్రణాళికలో భాగంగా 12 వార్డులలోని నీటి సమస్యలను పర్యవేక్షించి మాట్లాడుతూ... త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రజల దాహార్తిని తీర్చాలని తెలిపారు.వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఇంటింటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకొల్ల వెంకటేష్,గ్రామ కార్యదర్శి నాగరాజు,వార్డు సభ్యులు కడివేండి తిరుపతి,మడిపోజు మహేష్, అజ్మీరా రమేష్,గజవేణి రమేష్, గాజర్ల చరణ్, గ్రామస్తులు బండ నితిన్, బీరెల్లి రవితేజ తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్‌తో తెలుగుజాతికి గుర్తింపు

### టిడిపి అధ్యక్షుడు కీసరి నాగయ్య



**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన ఘనత స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకి దక్కుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో నూతన అధ్యాయాన్ని లిఖించి తెలుగు జాతికి వన్నెతెచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల పూర్తి చేస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన అనంతరమే సమాజంలో సమాజంలో అన్నగారిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజికంగా తగిన గుర్తింపు వచ్చిందన్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారా చంద్రబాబునాయుడు తెలుగు జాతిని ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, పాతకోటి లింగారెడ్డి, పశ్య సీతారామరెడ్డి, మిడసన మెట్ల వీరయ్య, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి షెడ్డు నిర్మాణానికి విరాళం

**మఠంపల్లి. మార్చి 29 ప్రభాతవార్త.**

నల్గొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మార్చురీ వద్ద మృతదేహాలను పోస్టుమార్టం అయిపోయిన తర్వాత తీసుకు వెళ్ళటానికి వచ్చే బంధుమిత్రులకు అవసరమయ్యే 30శ్రీ20 ్ఞ షెడ్డు మరియు పార్థివ దేహాలను భద్రపరచుటకు ఉపయోగపడు ఫ్రీజర్ బాక్స్ ల గది (1020 ఫీట్) నిర్మాణానికి అవసర మయ్యే 60సిమెంట్ కట్టలు విరాళంగా అందజేసినట్లు ఉష యర్రపాటి మెమోరియల్ ట్రస్టు చైర్మన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు యర్రపాటి పుల్లయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ హఠాన్మరణాలతో పాటు రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలు శీతల పేటికలో భద్రపరిచి అవయవ దానాలకు కూడా ఉపయోగించేలా ఇక్కడ నిర్మిస్తున్న ప్రత్యేక షెడ్డుకు అవసరమైన సహకారాన్ని ట్రస్ట్ ద్వారా అందిస్తామని ఆయన చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి, నాగార్జున సిమెంట్స్ సీఎంవో డాక్టర్ జె.శ్రీహరి రావు సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. మార్చి 29 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి,అర్చకులు పద్మనాభచార్యులు,రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం నుంచి అభివృద్ధి దిశగా తెలుగు జాతి ప్రయాణం

**తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ దే**
**పటేల్‌పట్వారి వ్యవస్థ నిర్మూలనతో పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం**
**రూ.2లకే బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు, డ్వాక్రా సంఘాల ద్వారా సంక్షేమం**
**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో ఐటీ విప్లవం,**
**హైదరాబాద్ గ్లోబల్ సిటీగా అభివృద్ధి**
**సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్యం, మౌలిక వసతులు, కార్యకర్తల సంక్షేమ పథకాలు**
**నేడు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం**




నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం. తెలుగు ప్రజల రాజకీయ చరిత్రలో ఒక మహత్తర మలుపు తీసుకొచ్చిన ఈ రోజు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు హైదరాబాదులో పార్టీని స్థాపించి సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. చైతన్య రథంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా తిరిగి ప్రజల్లో చైతన్యం నింపి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే 1983లో అధికారంలోకి రావడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని విజయం సాధించడం ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప మార్పుకు నాంది పలికింది.

ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అనేక సంస్కరణలను అమలు చేశారు. పటేల్, పట్వారి వ్యవస్థను నిర్మూలించి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకువెళ్లారు. ఈ వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు పారదర్శకమైన పాలన అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాది వేశారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన ఎ ా క ు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు దోహద పడ్డారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు.

విద్యా రంగంలో టిడిపి ప్రభుత్వం విశేష కృషి చేసింది. ఏకీకృత విద్యా విధానం అమలు చేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసింది. 11 డీఎస్సీల ద్వారా సుమారు 70 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం ద్వారా విద్యాభివృద్ధికి పునాది వేసింది. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి పాఠశాల భవనాలు, పశువైద్యశాలలు, సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, వాటర్ ట్యాంకులు నిర్మించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించారు.

నీటిపారుదల రంగంలో కూడా విశేష కృషి చేశారు. ఎస్ఎల్బీసీ, జూరాల, దేవదుల, మాధవరెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్ సాగర్ వంటి అనేక ప్రాజెక్టుల ద్వారా సుమారు 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. రైతుల అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడింది.

తర్వాత నారా చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం ఆధునిక అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక మలుపు తిరిగింది. హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మాణం ద్వారా ఐటీ రంగానికి పెద్దపీట వేసి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దారు.

ఆరోగ్య రంగంలో నిమ్స్, నిలోఫర్, ఉస్మానియా ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేశారు. గాంధీ ఆసుపత్రిను 1200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. కరోనా సమయంలో లక్షలాది మంది ప్రాణాలను గాంధీ ఆసుపత్రి కాపాడిందని ప్రజలు గుర్తిస్తు న్నారు.

సామాజిక సేవలో భాగంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా గత 25 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యకర్తలకు అండగా నిలుస్తూ ప్రతి క్రియాశీలక కార్యకర్తకు రూ. 2 లక్షల ప్రమాద బీమా కల్పించారు. ఇప్పటివరకు 4,844 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ. 96 కోట్ల 88 లక్షల బీమా పరిహారం అందించారు.

ఇంతటి ఘన చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీకి ఒకప్పుడు విశేష ప్రజాదరణ ఉండగా, ప్రస్తుతం తెలంగాణలో మారిన రాజకీయ సమీకరణాల కారణంగా ఆదరణ తగ్గిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో చెరగని ముద్రగా నిలిచాయి. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు అది తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**చిట్యాల పభాతవార్త.**

## అభాగ్యులకు, పేదలకు న్యాయ సేవలు అందించిన సాముల రామిరెడ్డి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 29, ప్రభాత వార్త** న్యాయ వ్యవస్థ ద్వారా పేదలకు, అభాగ్యులకు న్యాయ సేవలు అందించడం లో న్యాయవాది సాముల రాంరెడ్డి సేవలు గొప్పవని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన సాముల రామిరెడ్డి ని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాయ కులు ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా న్యాయవాదిగా, బార్ అసోసియేషన్ అధ్య క్షుడిగా రామిరెడ్డి అంచెలంచెలుగా ఎదిగిన విధానం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు గ్రామీణ ప్రాంతంలో పుట్టి మారుమూల కోర్టులో ప్రాక్టీస్ చేసి హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికవ్వడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో రామిరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధి రోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి జీవిత చరిత్ర పుస్తకాన్ని హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రామిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లా డుతూ దోపిడి కి



వ్యతిరేకంగా ఎర్ర జెండాకు జీవం పోసిన గొప్పనేత సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు.సిపిఐ సిద్ధాంతాలకు ప్రతిరూపమే సురవరం అని కమ్యూనిస్టుగా ఆయన జీవితం ఎప్పుడు ప్రజా సమ స్యల పరిష్కారం కోసం అంకి తం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటే శ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, చెన్నగాని సైదులు, జడ శ్రీనివాస్, నంద్యాల రామ్ రెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, నట్టే సత్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య,జడ వెంకన్న,ఆర్ శ్రీనివాస్, కెవి సత్యనారాయణ, చక్రాల వెంకటేశ్వర్లు, యల్లావుల శివ తదితరులు పాల్గొ న్నారు.

## నేడు కాటారం పీహెచ్ సీలో బాలికలకు ఉచిత హెచ్ పీవి వ్యాక్సినేషన్

**కాటారం, మార్చి 29, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు బాలికల కోసం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం కానుందని పీహెచ్సీ వైద్య అధికారిని డాక్టర్ మోనిక తెలిపారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని, మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో కీలకం అని అన్నారు. 15 ఏళ్లలోపు బాలికలు మాత్రమే వెంట ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మండలంలోని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మోనిక కోరారు.

## చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఎమ్మెల్యే సోదరుడి చేయూత

**ఆత్మకూరు, ప్రభాత వార్త, మార్చి 29**

:ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ చెరువు పరిసర ప్రాంతంలో స్వయంభువుగా వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సోదరుడు రేవూరి చిరంజీవి రెడ్డి చేయూతనందించారు. ఈ విషయాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు తెలిపారు.దేవాలయం చుట్టూ సీసీ రహదారి నిర్మాణానికి కృషి చేయడంతో పాటు, ఆలయ ఆవరణలో ఏర్పడిన గుంతలను లారీల కొద్దీ ఎర్ర మట్టిని తెప్పించి పూడ్చి సమతలీకరణ చేసినట్లు వివరించారు. భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ఆలయ ప్రాంగణంలో



మొక్కలు నాటించినట్లు తెలిపారు.తరతరాలుగా భక్తుల విశ్వాసానికి నిలయంగా ఉన్న ఈ దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. నీరుకుల్ల, పెంచికలపేట, కేశవపురం గ్రామాల ప్రజలు దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ మానగాని శంకర్ పాల్గొన్నారు.




## వేలేరు మండల కేంద్రంలో ఉల్లాస్ అమ్మ అక్షరమాల



**ధర్మసాగర్ మార్చి 29 (ప్రభాతవార్త):**

వేలేరు మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేలేరు మండల మహిళ సమైక్య ఏపి ఎం అనిత ఆధ్వర్యంలో వేలేరు మండల ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ,ఎం ఈ ఓ చంద్రమోగిళి విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ సెంటర్ లో ఇక్కడ 650 మంది వయోజనులకు ఉల్లాస పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఇంటికి చదువుకున్న మహిళ ఉంటేనే ఆర్థిక ప్రగతి ఆధారం అవుతుందని సమాజం పురోగతి చెందుతుందని మహిళా సంఘాల ద్వారా విద్యని అభ్యసించిన మహిళలు పరీక్ష రాయడానికి వీలుగా ఈరోజు ప్రత్యేకంగా వయోజన అక్షరాస్యత పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో లు అధ్యక్షులు సిసి లు సి ఏ లు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**భీమదేవరపల్లి: మార్చి 29 (ప్రభాత వార్త)**

తెలంగాణ అసెంబ్లీలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి నీ వేలు చూపుతో కాల్చిపడేస్తామంటూ హేళనగా మాట్లాడడన్నీ భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాడుగుల సంపత్ తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు, మాట్లాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నాం. నిండు సభలో ఒక దళిత ఎమ్మెల్యేను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గన్ తో కాల్చి పడేస్తానంటూ చేయితో సైగలు చేస్తూ బెదిరించడం హేయమైన చర్యగా పరిగణిస్తున్నాం. అసెంబ్లీలో దళితుల పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అగౌరవంగా, అనుచితంగా వ్యవహరించారని వెంటనే అదే సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి, శాసన సభకు క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల కౌశిక్ రెడ్డిని నియోజవర్గంలో తిరగనియ్యకుండా చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరించారు



మాడుగుల సంపత్ కుమార్

## పెంచికలపేటలో అక్షరాస్యత పరీక్ష నిర్వహణ

**ఆత్మకూరు, ప్రభాతవార్త, మార్చి 29:**

నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా పెంచికలపేట గ్రామంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ఈ పరీక్షను గ్రామ సర్పంచ్ మందపల్లి మరియప్రసాద్, మండల క్లస్టర్ కోఆర్డినేటర్ రజిని ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందపల్లి మరియప్రసాద్ మాట్లాడుతూ, 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాస్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పరీక్షకు రాణి రుద్రమదేవి గ్రామైక్య సంఘం, ఓరుగల్లు గ్రామైక్య సంఘాలకు చెందిన సుమారు 60 మంది సభ్యులు హాజరై పరీక్ష రాశారని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాణి రుద్రమదేవి, ఓరుగల్లు గ్రామ సంఘాలకు చెందిన వివోఏలు పొనుగోటి శోభారాణి, కొలగాని శ్రీవిద్యతో పాటు గ్రామైక్య సంఘాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాముల ఊరేగింపులో దేవుడు శావ మోసిన ఎస్సై

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 29**



రాయపర్తి మండల కేంద్రంలోని సీతారామచంద్ర వారి ఊరేగింపు రాయపర్తి మాడవీధులలో భక్తుల దర్శనార్థం సీతారామచంద్రుల వారి ఊరేగింపు చేయడం జరిగింది. రాయపర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ముత్యం రాజేందర్ దేవుడికి కొబ్బరికాయ కొట్టి ఆశీర్వాదం తీసుకున్నారు . ఆలయ అర్చకులు ఆరుట్ల రమణాచార్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్, భక్తజనులు ఊరేగింపు ఉత్సవంలో పాల్గొని దేవుడు యొక్క ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హసన్ పర్తి, మార్చి 29, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002 2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనం గా నిర్వహించుకోవడం జరిగింది. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించుకున్నారు. తమకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేసిన గురువులను సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అప్పటి విద్యార్థిని విద్యార్థులు పేర్కొన్నారు. అప్పటి విద్యార్థిని విద్యార్థులైన నేటి నిర్వాహకుల స్థితిగతులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది ఈ




కార్యక్రమంలో జి లక్ష్మీ మనరసయ్య, పాపిశెట్టి వెంకటేశం , దశరథం, బుచ్చయ్య, జయపాల్ రెడ్డి, స్వామినాథన్, శ్రీదేవి, దేవేందర్, సుమతి, రజనీ దేవి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**ధర్మసాగర్/వేలేరు మార్చి 29 (ప్రభాతవార్త):**

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.5 లక్షల వ్యయంతో వేలేరు బీటీ రోడ్డు నుంచి కమ్మరపేట ఆర్‌డబ్ల్యూఎస్ బావి వరకు ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ పనులను కమ్మరిపేట సర్పంచ్ జోడుముంతల కిరణ్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు.ఈ సందర్భంగా కమ్మరిపేట సర్పంచ్ జోడుముంతల కిరణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు రాకపోకలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు



## రైతులకు కూరగాయల సాగు, పామ్ ఆయిల్‌పై అవగాహన



**ధర్మసాగర్, మార్చి 29 (ప్రభాతవార్త):**

నారాయణగిరి గ్రామంలోని రైతు వేదికలో ఆదివారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల పంటల సాగు, పామ్ ఆయిల్ తోటల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పంటల నిర్వహణ, లాభదాయకతపై వివరించారు.గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక మాట్లాడుతూ రైతులు కూరగాయల పంటలను అధికంగా సాగు చేయడంతో పాటు పామ్ ఆయిల్ తోటలను అభివృద్ధి చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రేణుకతో పాటు ఉద్యానవన అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాయగూడెంలో ఉల్లాస్ అమ్మ అక్షరమాల

**ధర్మసాగర్ మార్చి 29 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండలం రాయిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ కలకోల్ల మహేష్ సి ఏ నెల కంటి లలిత వివో అధ్యక్షురాలు కలకోల్ల రాజమ్మ ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ సెంటర్ లో 50 మంది మహిళలకు ఉల్లాస పరీక్ష నిర్వహించడం జరుగిందని ప్రతి ఇంటికి చదువుకున్న మహిళ ఉంటేనే ఆర్థిక ప్రగతి ఆధారం అవుతుందని సమాజం పురోగతి చెందుతుందని మహిళా సంఘాల ద్వారా విద్యని అభ్యసించిన మహిళలు పరీక్ష రాయడానికి వీలుగా ఈరోజు ప్రత్యేకంగా వయోజన అక్షరాస్యత పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు లు సిప లు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# పరీక్షల ఒత్తిడిని జయించండి..

### ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండికలెక్టర్ సత్య శారద

### వర్ధన్నపేట బీసీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్

వర్ధన్నపేట/మార్చి 29 ప్రభాత వార్త

పరీక్షలు అనేవి జీవితంలో ఒక భాగం మాత్రమేనని, భయం వీడి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటే విజయం తథ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థినులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఆదివారం ఆమె వర్ధన్నపేటలోని ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాల హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు.

**విద్యార్థినులతో ముఖాముఖి**

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా ముచ్చటించారు. వారి చదువుల తీరు, పరీక్షల సన్నాహాలు హాస్టల్‌లో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్ట్రెస్ మేనేజ్‌మెంట్ (ఒత్తిడి నిర్వహణ) పై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. క్రమశిక్షణతో కూడిన సమయపాలన పాటిస్తూ, చదివిన పాఠాలను పునరావృతం చేయాలి. ఒత్తిడికి లోనుకాకుండా పాజిటివ్ మైండ్‌సెట్‌తో పరీక్షలకు సిద్ధం కావాలి. మానసిక ప్రశాంతత కోసం సరైన నిద్ర, పౌష్టికాహారం వ్యాయామం తప్పనిసరి. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులను లేదా వార్డెన్లను సంప్రదించాలి.

**జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీల్లో మండల స్పెషల్ ఆఫీసర్ల ద్వారా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, వారిలో ధైర్యాన్ని నింపడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. హాస్టల్‌లోని స్టోర్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షి ంచారు. విద్యార్థులకు వసతుల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చదువుకోవడానికి అనువైన వాతావరణం కల్పించడంలో ఏమాత్రం నిరక్ష ్యం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డీబీసీడీవో పుష్పలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, హాస్టల్ వార్డెన్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కళాశాలకు కీర్తి తీసుకొచ్చిన విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :

కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ప్రతిష్టాత్మకమైన "వికసిత భారత్ యువ పార్లమెంట్ 2026" రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని కళాశాలకు కీర్తి తీసుకొచ్చారు. ఈ పోటీలు ఈనెల 28 నుండి 29వరకు హైదరాబాద్‌లోని డా. మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్‌లో నిర్వహించబడ్డాయి. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో కేయూ కాలేజ్‌కు ప్రాతినిధ్యం వహించిన వారు పి. శ్రీజ (సీఎస్‌డీ థర్డ్‌ఇయర్), ఆర్.అక్షయ (సివిల్ ఇంజనీర్ సెకండ్‌ఇయర్), జిల్లా స్థాయి పోటీలలో 164 మంది అభ్యర్థులు పాల్గొనగా, వారిలో కేవలం ఐదుగురు మాత్రమే రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అందులో ఇద్దరు కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందినవారు కావడం విశేషం. ఈ సందర్భంగా కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.నారాయణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. డి.శైలజ, డా.ఎం.సౌజన్య విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు.




# హెల్త్‌స్కీమ్ బోధన బోధనేతర ప్షెనర్లకు కూడా వర్తింపచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు పెన్షనర్లకు కూడా ఎంప్లాయిస్ హెల్త్ స్కీము వర్తింప జేయాలని కాకతీయ యూనివర్సిటీ, విశ్రాంత ఆచార్యుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.సదానందం కార్యదర్శి ప్రొఫెసర్ వి.రవీందర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి దామోదరం నరసింహ కు వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విశ్వవిద్యాలయాల కు వర్తింప చేయలేదని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అమలు చేయతలపెట్టిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పథకంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల బోధన బోధనేతర సిబ్బంది విశ్రాంత అధ్యాపకులకు కూడా ఈ స్కీమ్ వర్తింప చేయాలని ఆదివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సంబంధించిన కమిటీ చైర్మన్ దామోదరం నరసింహంకు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. అందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ఈ కొత్త స్కీమ్ లో విశ్వవిద్యాలయాల బోధన బోధనేతర, పెన్షనర్లకు కూడా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.



# పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న వ్యాయామ కళాశాలవిద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ వ్యాయామ కళాశాల విద్యార్థులు శ్రమదానం ద్వారా పరిసరాలలో పరిశుభ్రత పర్యావర్నణ కోసం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. యూనివర్సిటీ పరిపాలన భవనం పరిసర ప్రాంతాలలో వివిధ విభాగాలకు వెళ్లే రహదారులకు ఇరువైపున క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో చెత్తను ఏరవేయడం జరిగిందని కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కుమార్ వ్యాయామ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నేడు ఏనుమాముల మార్కెట్ పునః ప్రారంభం

వరంగల్ సిటి మార్చి29 ప్రభాతవార్త

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ మూడు రోజుల సెలవు తర్వాత తిరిగి నేడు(సొమావారం) పునః ప్రారంభం కానుంది. మూడు రోజుల




సెలవు అనంతరం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం పున:ప్రారంభం కావడంతో అధిక సంఖ్యలో మార్కెట్ కు రైతులు సరుకు తీసుకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. శుక్రవారం శ్రీరామనవమి, శని, ఆదివారం వారాంతపు సెలవులు ఉన్నందున తిరిగి ప్రారంభం కానుంది. కావున రైతులు గమనించి నాణ్యమైన సరుకులను మార్కెటుకు తీసుకొని వచ్చి మంచి ధర పొందాలని అధికారులు సూచించారు. కాగా ఉదయం 6 గంటల నుంచి మార్కెట్లో కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయి. రైతులు గమనించగలరు అని మార్కెట్ అధికారులు తెలిపారు.

# నేడు కేయూ అకాడమిక్ సెనెట్ సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ 41వ అకాడమిక్ సెనెట్ సమావేశం ఈనెల 30వ తేది (సోమవారం) ఉదయం 11గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహిస్తునట్టు, ఈ సమావేశంలో యూనివర్సిటీ బడ్జెట్, అకాడమిక్ వార్షిక నివేదిక లు ప్రవేశపెట్టనున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు, ఈ సమావేశంలో మాజీ ఉపకులపతులు, అకాడమిక్ సెనెట్ సభ్యులు, పాలక మండలి సభ్యులు వివిధ విభాగాల డీన్‌లు పాల్గొంటారని, ప్రత్యేక ఆహ్వానితులుగా యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, డీన్ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్, దూరవిద్య కేంద్ర సంచాలకులు, సంబందిత అధికారులు హాజరవుతారని ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు.

# ఉగాది పురస్కారాన్ని అందుకున్న డా.రాజకుమార్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :

కేయూ చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగాధిపతి డా.సిలువేరు రాజ్‌కుమార్ భారత్ గౌరవ్ ఉగాది పురస్కారాన్ని హైదరాబాద్‌లో అందుకున్నారు. విద్యారంగానికి చేసిన సేవలకు ఉగాది పురస్కారం అందుకున్న డా.రాజ్‌కుమార్‌ను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు అభినందించారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీ అధ్యక్షురాలు

**దేవరుప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలంలోని పలుగ్రామాలలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను ఆదివారం జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, పిసిసి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ నాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ ఆకవరం నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా సింగరాజుపల్లి గ్రామంలో అనారోగ్యం తో మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాపాక ముత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిప్పరాల్ల



బండ తండాలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా శ్రీను కుటుంబాన్ని వారు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, దేవరుప్పుల మండల మాజీ అధ్యక్షుడు సురేష్ బాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పాండు కృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భుక్య సజ్జన్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు దామెర అనిల్, ఎం.డి. జాకీర్, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, ఎం.డి. షబ్బీర్, నల్లకుంట సర్పంచ్ మహేందర్, ఉప సర్పంచ్ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ధరవత్ తండా సర్పంచ్ అనిత, లకావత్ తండా గ్రామశాఖ అధ్యక్షుడు బోడ యాకన్న, కామారెడ్డి గూడెం ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లయ్య, రెడ్డిరాజుల యాకన్న, గూగులోతు నరేందర్, సింగరాజపల్లి సర్పంచ్ కొండ మల్లారెడ్డి, వార్డు మెంబర్ కదారి అంజయ్య, చిప్పరాల్లబండ సర్పంచ్ ధరావత్ సుజాత యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొన్నెలో ఉచితవైద్య శిబిరం

**బచ్చన్నపేట, మర్చి 29 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలోని కొన్నెగ్రామంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రతీనెల 4వ ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు నగరాలకువెళ్లి అధికఖర్చుతో వైద్యం పొందలేని పరిస్థితుల్లో, ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన వైద్యులు తమసేవల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, తగిన చికిత్సతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా.రాజశేఖర్ రావు (హార్ట్ సర్జన్), డా. నాగలక్ష్మీ (గైనకాలజిస్ట్), డా. హిమబిందు పాల్గొని గ్రామం పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడుతూ,



మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు ఆరోగ్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతినెల ఒకరోజు ఇలాంటి శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎటువంటి ఫీజులు లేకుండా పూర్తిగా ఉచితంగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి స్వప్న సాగర్‌గౌడ్, వార్డ్ నెంబర్ తేలు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సిద్దులు, లక్ష్మణ్‌గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేశిరెడ్డిపల్లి సర్పంచ్ కృషితో రోడ్డుమరమ్మతులు

**బచ్చన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంకేశిరెడ్డిపల్లి నుండి కన్నెబోయిన గూడెం వరకు గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారిని కేశిరెడ్డిపల్లి సర్పంచ్ రవి కుమార్ చొరవతో మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఉపశమనం కలిగించారు. గత కొంతకాలంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతోపాటు గుంపుగా రోడ్డు మీదకు వచ్చిన చెట్లతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ రోడ్డు గుండా జనగామకు వెళ్లాలంటే నరకమేనని వాహనదారులు వాపోయారు. సర్పంచ్ దృష్టికి ఈ సమస్య రావడంతో వెంటనే స్పందించి రహదారి మరమ్మతుల పనులు చేపట్టించారు. ప్రస్తుతం రోడ్డును సరిచేసి, రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగిస్తూ ప్రయాణానికి అనుకూలంగా మార్చడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి అభివృద్ధి పనులు మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల



రాజిరెడ్డి, వార్డు సభ్యులు ఇమ్మడి మహేష్‌రెడ్డి, కంతి భాస్కర్, జక్కుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్

**రఘునాథపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :**
సమాజమే దేవాలయం.. ప్రజలే నా దేవుళ్ళు అన్న నినాదంతో టిడిపి పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు)అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండు ప్రాంగణంలో టిడిపి 44వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య విచ్చేసి టిడిపిపార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపిపార్టీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల మల్లేష్, ఎండి.జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, టిడిపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, మండల నాయకులు గండికోట యాదగిరి, మాస శివ



శంకర్, తూడి ఉమేష్, శాతర్ల రవి, ఎండి సికిందర్, కాదునూరి మధుసూదన్, వన్నాల శ్రీనివాస్, ఎన్నింటి మల్లారెడ్డి, పొన్నాల వెంకటరమణ, జేరిపోతుల రవీందర్, మధు, అభిమానులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు బంగారు ముక్కుపుడక సమర్పణ

**బచ్చన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో వెలసిన దుర్గామాత అమ్మవారికి గ్రామానికి చెందిన మానుపాటి ఉప్పలయ్య చిన్నరాం దంపతులు తమ భక్తిని చాటుకున్నారు. సుమారు రూ.80వేల విలువైన బంగారు ముక్కుపుడకను ఆదివారం అమ్మవారికి కానుకగా సమర్పించారు.



ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోచన్నపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం భూములు హాం ఫట్..!

### - అన్యాక్రాంతంలో దేవాలయభూములు
### - నిమ్మకు నీరెత్తిన వ్యవహారంలో దేవదాయశాఖ
### - బోర్డు తొలగించేసినా పట్టించుకునే నాథుడే లేడు



**బచ్చన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలో వేలాది ఎకరాల దేవాలయ భూములున్నాయి... కానీ వాటిని రక్షించడంలో మాత్రం సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో విలువైన ఆలయ





భూములు కనుమరుగవుతున్నాయన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. కాగా, క్షేత్రస్థాయిలో ఆ భూములు మచ్చుకైనా కనిపించకపోవడం మాత్రం విడ్డూరం..... బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామ శివారు ఆలయం పురాతన శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయానికి పూర్వీకులు సుమారు 23ఎకరాల 09గుంటలలకు పైగా భూమిని ధూప, దీప నైవేద్యాలకోసం కేటాయించారని, అయితే ప్రస్తుతం ఈ భూమి రికార్డుల్లో లేదు. క్షేత్రస్థాయిలో మాత్రం ఆలయ భూమి ఆక్రమణలకు గురై అన్యాక్రాంతమవుతోంది. కొందరు వ్యక్తులు ఈ భూములను తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నా దేవాదాయశాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సర్వే నిర్వహించి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని సరిహద్దులు ఏర్పాటుచేసి స్వామివారి ఆస్తులను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి
### - డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి డిమాండ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తించిన తీరు ఉపయోగించిన భాషను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. నిండుసభలో ఒక దళిత ఎమ్మెల్యేను ఉద్దేశించి గన్‌తో కాల్చి పడేస్తా" అంటూ చేయి సైగలు చేస్తూ బెదిరించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం మాత్రమే కాకుండా, శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. దళిత ప్రజాప్రతినిధులపట్ల ఇలాంటి అగౌరవ, అనుచిత ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేమని, అందువల్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే అదే సభలో కడియం శ్రీహరికి, శాసనసభకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే స్పీకర్ వెంటనే చర్య తీసుకుని ఆయనను శాసనసభ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మొగుళ్లపల్లి మండలంలో దొంగల బీభత్సం

## పర్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో వరుస చోరీలు,,,

**మొగుళ్లపల్లి, మార్చి29 , ప్రభాత వార్త:** మండలంలోని పర్లపల్లి,ఇప్పలపల్లి గ్రామాల్లోవరుస దొంగతనాలు జరగడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం శనివారం అర్ధరాత్రి సమయంలో ఇద్దరు దొంగలు పర్లపల్లి గ్రామంలోకి ప్రవేశించారు. రెండు ఇళ్ళలో చోరికి చేసి మూడవ ఇంటి వద్ద చోరికి యత్నం చేస్తున్న క్రమంలో ఇంటి యజమానులు గమనించి కేకలు వేయగా దొంగలు పారిపాయారు. గ్రామానికి చెందిన బోనగిరి శశిరేఖ ఇంటితలుపులు పగులగొట్టారు,అలాగే దోమ్మటి వెంకటేష్ ఇంటివద్ద ఉన్న నిలిపిఉన్న రూ.1.60 వేల విలువ గల మోటార్ సైకిల్ ని దొంగతనం చేసారు.మరునాడు ఆదివారం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గుర్రపు పూలమ్మ రాయమల్లు వృద్ధ దంపతుల ఇంటిలోకి ఓ దొంగ అక్రమంగా ప్రవేశించి భిరువా ఓపెన్ చేసి అందులో ఉన్న రూ.15 వేల నగదును దొంగతనం చేసుకొని పరారయ్యాడు. రెండు కేసుల్లో



బాధితులు అయిన దోమ్మటి వెంకటేష్,గుర్రపు పూలమ్మ ల పిర్యాది మేరకు వారి ఇంటి వద్ద నే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని కేసు ని దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ సురేష్ తెలియజేసారు .రాత్రి వేళల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.




# తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడి అక్రమ అరెస్ట్ దుర్మార్గం...

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోరిగ కిరణ్

## ఆదివాసీల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు..

## అరెస్టును ఖండిస్తూ తుడుం దెబ్బ నిరసన..

**మహాముత్తారం, మార్చి 29, ప్రభాతవార్త** ఆదివాసీల హక్కులను అణిచివేయడం తగదని, తుడుం దెబ్బ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోరిగ కిరణ్ అన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ని బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తుడుం దెబ్బ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం, సంఘం బలోపేతం కోసం జిల్లా కమిటీల నిర్మాణంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు వెళ్తున్న అరుణ్ కుమార్ ని మార్గ మధ్యంలోనే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. గిరిజన గొంతుకలను నొక్కేయాలని చూడటం దురదృష్టకరమని, ప్రభుత్వ యంత్రాంగం అనుసరిస్తున్న ఇటువంటి పోకడలు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం పోరాడే నాయకులను అక్రమంగా నిర్బంధించడం ద్వారా ఆదివాసీల ఉద్యమాలను ఆపలేరని వారు స్పష్టం చేశారు. ఈ కుట్రలను తక్షణమే విరమించుకోవాలని, అక్రమ అరెస్టులను రద్దు చేసి అరుణ్ కుమార్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదని జిల్లా కమిటీ హెచ్చరించింది.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## ఒకరి అరెస్టు.




**చిట్యాల, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. గణపురం మండలం రంగారావు పెళ్లి (కొండాపూర్) గ్రామానికి చెందిన మోటపోతుల రమేష్ అనే వ్యక్తి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మండలంలోని జెడల్ పేట వద్ద పట్టుకుని అతనిపై కేసు నమోదు చేసి, ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు చెప్పారు. అనంతరం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మండల శివారు పరిధిలోని మానేరు, చలివాగు, మోరంచ వాగులపై అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన, డంపులు ఏర్పాటుచేసిన తమకు సమాచారం అందించాలని ఎస్సై సతీష్ ఈ సందర్భంగా కోరారు.

# గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని లక్ష్మీదేవిపేట లో త్వరలో ఏర్పాటు చేయబోయే గ్రామీణ గ్రంథాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెండ్యాల సెలేంద్రం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఉచితంగా అందజేశారని, అలాగే నర్సాపూర్ గ్రామానికి చెందిన హైదరాబాద్ లోని ఈటీవీ సీనియర్ పాత్రికేయుడు ఎండి రజాక్ సైతం పుస్తకాలను అందజేసి సహకరించారని కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సర్వర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయవంతంగా ఉల్లాస్ పరీక్షలు

## మురుమూరు కాలనీ ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు..



**ప్రభాతవార్త వాజేడు** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ ఐ ఓ యస్ ) ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో 27 పరీక్ష కేంద్రాలల్లో అక్షరాస్యులు గా వయోజన విద్య నేర్పిన తరువాత 500 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. వాజేడు మండలం మండల ప్రాథమిక పాఠశాలమురుమూరు కాలనీ గ్రామంలో ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు, డిపిఎం కమలా, ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వర రావు,సర్పంచ్ మడకం సుభద్ర, ఏపీఎం సతీష్, ,సీసీలు మల్లీశ్వరి, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు విఓఏ , జయలలి తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్

**చిట్యాల, మార్చి 29 ప్రభాతవార్త:**



ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి ని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు పరమశించారు. ఇటీవల మొగుళ్లపల్లి మండల కేంద్ర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి (వార్త విలేఖరి) తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ నాయకులు మొగిలిని పరామర్శించి, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడి తో పాటు యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్,టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# చెర్వు అన్నారంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,**



మండలంలోని చెరువు అన్నారంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ మెంబర్ గద్దపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1982, మార్చి 29న అన్న నందమూరి తారకరామారావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందని, టిడిపితోనే పేదలకు అన్ని విధాలుగా మేలు చేకూరిందన్నారు. కారణజన్ముడు నందమూరి తారక రాముడు మహోన్నతమైన తెలుగుదేశం పార్టీని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చల్లగా కాపాడు కుంటూ వస్తున్న , ప్రజల పక్కన నిలబడి ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని కీర్తిస్తున్న భారతదేశంలో ఒకే ఒక వ్యవస్థ మా తెలుగుదేశం వ్యవస్థ, ఆ తెలుగుదేశం 44 వసంతాలను పూర్తిచేసుకుని సగర్వంగా నిలబడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల మల్లయ్య, . తెలుగుదేశం పార్టీ కార్యదర్శి విద్యా కమిటీ వైస్ చైర్మన్ గాజుల బిక్షం, టిడిపి ఉపాధ్యక్షులు మాద సైదులు, తలకొప్పుల యాదయ్య, గదపాటి ఎల్లయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

**కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో నిర్వహించిన ఉచిత చెవి ముక్కు గొంతు (ఈ.యన్.టి.) వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని ప్రముఖ చిన్మయి హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ చెవుల శ్వేత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి సుంకరబోయిన సంధ్య వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద ప్రజల కోసం డాక్టర్ శ్వేత తమ గ్రామంలో ఈ శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ముక్కు, గొంతు సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే అలర్జీలు, వినికిడి లోపాలు, గొంతు ఇన్ఫెక్షన్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల ను స్వయంగా వివరించారు. అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాయప్ప, గ్రామ పెద్దలు మేకల శంకర్, బంటు రాంబాబు, అలెగ్జాండర్, మొర్సు వెంకన్న, కృష్ణయ్య, అంగన్వాడీ టీచర్ కళమ్మ, తరాల పరమేశ్ యాదవ్, గాలి సంధ్యారాణి, నాగార్జున, చైతన్య చిన్మయి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్ అరెస్ట్

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగాణం వట్టివాగు వద్ద ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం ఆదివారం ఆదివారం ఉండడంతో సమావేశానికి హాజరయ్యేందుకు వస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్‌ను మార్గమధ్యలో బయ్యారం పోలీసులు అరెస్ట్ చేసి నామలపాడు మీదుగా ఇల్లందు వైపు పంపినట్లు తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు తెలిపారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడ్డారా, రాష్ట్రంలో తిరిగే హక్కు లేదా బయట తిరుగాలంటే పోలీసుల అనుమతి ఉండాలా అని ప్రశ్నించారు. తమ ఆదివాసి హక్కులను కాలరాస్తున్నారని తెలంగాణ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా విమర్శించారు. తుడుందెబ్బ నాయకుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా వలస వచ్చిన ఎస్టీలనే పేరు చెప్పుకొని లంబాడ కులం పేరుతో అన్ని రిజర్వేషన్లు పొందుతూ తమ హక్కులను కాలరాస్తున్నారని మా హక్కుల కోసం ఆదివాసి సామాజిక వర్గాన్ని చైతన్యపరిచేందుకు అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్న విషయాన్ని గమనించి పోలీసులు ప్రభుత్వం ఆదివాసి నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అరుణ్‌కుమార్‌పై ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఖండించాలని



లేనియెడల అక్రమ వసలదారులను తరమే వరకు పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్ విలేఖరులతో మాట్లాడుతూ అక్రమ నిర్బంధాలు ఉద్యమాలను ఆపలేవని, మహబూబాబాద్ జిల్లాలో ఈ మధ్యకాలంలో కురవి మండలంలో కమిటీ సమావేశానికి పోలీసులు అనుమతిచ్చి మైపతి అరుణ్‌కుమార్ సమావేశానికి వస్తున్నారనే సమాచారంతో అనుమతిని పోలీసులు రద్దు చేయడం జరిగిందని, ఇలాంటి హేతుకమైన చర్యలను ఆదివాసి నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కొమురం భీం ఆశయ సాధన కోసం ఏజెన్సీ గ్రామాలలో కమిటీలు వేసి పూర్వ వైభవం చాటేలా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,మార్చి29,ప్రభాతవార్త:



తెలుగుదేశం జాతీయ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు దివంగత ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని దశ, దిశలు వ్యాప్తి చెయించిన మహానాయకుడు ఎన్.టి.ఆర్ అని, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి పేద ప్రజలకు రూ.2కే కిలో బియ్యం, మండల వ్యవస్థ, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఏర్పాటు తదితర అనేక పథకాల రూపకల్పన చేశారని కొనియాడారు. ఎన్.టి.ఆర్ తదనంతరం నారా చంద్రబాబునాయుడు ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, మహిళలకు డ్వాక్రాగ్రూపుల ఏర్పాటు చేసి వారి సాధికారతకు తోడ్పడ్డారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సునిత మంగిలాల్, పిట్టల రాము, ప్రేమ్‌చంద్ వ్యాస్, రంజిత్, కొండపల్లి రాంచంద్రమ్మ, కోటేశ్వర్‌రావు, వెంకన్న, నరేష్, శ్రీను, బాలునాయక్, విజయలక్ష్మి, విజయ్‌కుమార్, సత్యనారాయణ, శ్రీను, ఉపేందర్, పాష, సదానందం, రాజయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడికి తరలిరావాలి

గార్ల,మార్చి29,ప్రభాతవార్త:
ఈనెల 30న తలపెట్టిన హైదరాబాద్‌లో సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్మికులతో కలిసి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రైవేటీకరణ చేయవద్దని, ప్రమాద, సహజ మరణాలకు ఇస్తున్న బెనిఫిట్స్‌లలో సహజ మరణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, పెళ్లి, ప్రసూతి కానుకలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై కొనసాగిస్తున్న కక్ష సాధింపు చర్యలను ఆపాలని, కార్మికులకు కనీస వేతన చట్టం, కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా తెచ్చి కార్మికులకు జీవనోపాధి కోల్పోయే విధంగా పని గంటలు పెరిగే విధంగా పని భద్రత లేకుండా, మహిళలకు భద్రత లేకుండా పెట్టుబడి దారులకు ప్రయోజనం



చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు, నాయకులు అదరు కలిసి మార్చి 30వ తేదీన ఒక్కరోజు వేతనం పోయినా సరే మన హక్కుల కోసం అందరం మన పని మానుకొని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె మౌలానా, జడ శ్రీను, వెంకన్న, సత్యం, నర్సింహారావు, లల్లూ, రవీందర్, కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో పోలీసులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

## -ఎస్సై తిరుపతి

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:



బయ్యారం మండలం సంతులాల్‌పొడు తండాలో శనివారం సాయంత్రం గంజాయి మత్తులో ఉన్న యువకులు ఏకంగా పోలీసులపైనే దాడికి పాల్పడడం తీవ్ర కలకలం రేపింది. సంతులాల్‌పొడు తండాకు చెందిన గుగులోతు మంగిలాల్, బానోత్ భాస్కర్ కుటుంబాల మధ్యలో ఎప్పటి నుండో పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇరు కుటుంబాల మధ్యలో గొడవ జరిగింది. గొడవ తీవ్రమైన ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడానికి దారితీసింది. దాడి జరుగుతున్న క్రమంలో తండాలో కొందరు వ్యక్తులు అత్యవసర పోలీస్ సహాయం కోసం డయల్ 100కి ఫోన్ చేయగా బయ్యారం బ్లూకోట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడిని నివారిస్తూ ట్యాబ్‌లో వీడియో చిత్రీకరణ చేస్తున్నా క్రమంలో అప్పటికే గంజాయి మత్తులో ఉన్న మంగిలాల్ కుమారులు గుగులోతు రవి, కుమార్‌లు బ్లూకోట్ పోలీసులపై దాడికి దిగారు. ఈ దాడిలో పోలీసులకు గాయాలు అయ్యాయి. గాయపడిన కానిస్టేబుల్స్ ఫిర్యాదు మేరకు గుగులోతు రవి, కుమార్, భానోత్ భాస్కర్, పద్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# మొక్కు చెల్లించుకున్న బిఆర్ఎస్ మండల కార్యదర్శి

## -రేపాకుల వెంకన్న

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:



తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభిమాని బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న (ఆర్.వి) కేసీఆర్‌పై వినూత్నంగా తన అభిమానాన్ని చాటుకు న్నాడు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాలని ఆకాంక్షిస్తూ బయ్యారం మండలం బాలాజీపేట గ్రామానికి చెందిన రేపాకుల వెంకన్న తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై (అరుణాచలం) అత్యంత పవిత్రమైన శైవక్షేత్ర దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న అరుణాచలం శివయ్య సాక్షిగా గిరివలి అరుణాచలం పర్వతం చుట్టూ 14కిలోమీటర్ల మేర నడిచి గిరి ప్రదక్షిణ చేసి మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని సీఎం అయ్యాక మరల అరుణాచల శివయ్యను దర్శించుకుంటానని తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని వేడుకున్నారు. అరుణాచలంలో కేసీఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వం తెలంగాణకు మళ్లీ అవసరమని తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకునేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ఆర్.వి వెంట తన మిత్రులు కిరణ్, వెంకటాచారి, రవీందర్, నరేష్, వీరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మహబూబాబాద్/కురవి, మార్చి29,ప్రభాతవార్త:



తెలంగాణ డిప్యూటి స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కురవి మండలంలోని జుజురుతండాకు చెందిన ముగ్గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ సహాయం పేదలకు వరం అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, దంత వైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్, ఉప సర్పంచ్ శరత్, బానోత్ శ్రీరామ్, పార్టీ అధ్యక్షులు బానోత్ రవి, బానోత్ సురేందర్, పర్ర, కస్నా, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీగా రామారావు

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా జనరల్ సెక్రటరీగా బయ్యారం మండలానికి చెందిన వన్నం రామారావు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు రామారావు తెలిపారు.రాష్ట్ర జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, వెంకటయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# చట్ట బద్ధత కమిటీ కోసం ఉద్యమకారుల మహా దీక్ష

### ఈ అసెంబ్లీ సమావేశాలలోనే కమిటీని ప్రకటించాలి

### రాష్ట్ర చైర్మెన్ గోధుమల కుమార స్వామి

*మార్చి 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం వేంటనే రాజకీయాలకు అతీతంగ ఈ అసెంబ్లీ సమావేశలలో చట్ట బద్ధత కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమలు కుమార్ స్వామి అన్నారు. ఆదివారం హన్మకొండ లోని ఏకాశీల పార్క్ దగ్గర ఉదయం 10 30 నిముషములకు పెద్ద ఎత్తున ఉద్యమ కారులు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మెన్ కుమార స్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా దీక్ష శిబిరనికి హాజరైన హై కోర్ట్ సీనియర్ న్యాయవాది కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించాలన్న హై కోర్ట్ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి అమలు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, ఈ తీర్పు కొన్ని సంఘాలకు, పార్టీలకు మింగుడు పడుతలేదని నిజమైన నష్టపోయిన ఉద్యమకారులకు న్యాయం జరుగాలంటే



రాజకీయాలకు అతీతంగా చట్ట బద్ధత కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడే న్యాయం జరుగుతుందని హై కోర్ట్ న్యాయవాది కర్ణాకర్ రెడ్డి ఉద్యమకారులను ఉద్దేశించే మాట్లాడారు. అలాగే జిల్లా ఆకాంక్షల వేదిక గౌరవ అధ్యక్షులు నయీమ్ దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూలదండలను వేసి దీక్షను ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పాల్గొని గత ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో ఉద్యమ కారులను గుర్తిస్తామని ప్రకటనలతో పరిమిత మైనదని, కాబట్టి ప్రభుత్వం ప్రకటనతో పరిమితం కాకుండ ఈ అసెంబ్లీ సమావేశలలో ఉద్యమకారులను గుర్తించుటకు రాజకీయాలకు అతీతంగా చట్ట బద్ధత కమిటీని కాలయాపన చేయకుండ ఏర్పాటు చేయాలని బి సి నాయకులు సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధం రాజన్న, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జై సింగ్ రాతోడ్, తెలంగాణ అమర వీరుల సమితి నాయకులు బుల్లెట్ వెంకన్న, గడ్డం శరత్, జ్యోతి రావు పూలె జాతీయ నాయకులు కేడలా ప్రసాద్, నలిగంటి చంద్రమోళి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు సోమ రామూర్తి, రాష్ట్ర మహిళా నాయకులు దేవి, స్వర్ణలత మరియు ఆర్టీసీ ఉద్యమ నాయకులు రవీందర్, ఎం ఎస్ రావు మొదలగు వారు రాజకీయాలకు అతీతంగా చట్ట బద్ధత కమిటీ వున్నపుడే నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాట్లాడారు. ఈ సమావేశంలో సీనియర్ సామాజిక ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతు ఉద్యమకారులను గుర్తించుటకు కాలయాపన చేయడం ఉద్యమకారులలో నిరాశ ఏర్పడుతుందని ఆలస్యం చేయకుండ వెంటనే రాజకీయ పార్టీలకు అతీతంగ చట్ట బద్ధత కమిటీని ఏర్పాటు చేయాలని మహా దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ప్రొఫెసర్ మంద వీర స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు అంకు శవాలి, దారా సూరి , ఎండి యాసిన్, హాజి రాష్ట్ర నాయకులు నవరత్న ఆనంద్, సి పి యు స్ ఐ నాయకులు గడ్డం శరత్, దారా సూరి, హన్మ కొండ అధ్యక్షులు గౌస్, బాబు, చారి, రుద్రోజు నవీన్, చెరుకు ప్రవీణ్, స్వర్ణలత, దస్తగిరి, కాజిపేట ఉద్యమ నాయకులు కృష్ణమూర్తి, జక్కుల స్వామి యాదవ్, వరంగల్ ఉద్యమ నాయాకులు మోహన చారీ, బిక్స పతి, ఆటో యూనియన్ నాయకులు ప్రకాష్, కాజిపేట ఉద్యమ నాయ కులు కృష్ణ, మూర్తి, గోపనబోయిన రాజు మొదలగు వారు పాల్గొన్నారు.



## అమ్మాపురంలో ఘనంగా పారువేట ఉత్సవాలు

*తొర్రూరు మార్చి 29 ప్రభాతవార్త*

మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఆదివారం పారువేట ఉత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రంగులతో అందంగా



అలంకరించిన ఎడ్ల బండ్లకు స్థానిక సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి, ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డిల చేతుల మీదుగా మొదటి బహుమతి బూరుగు వీరేష్ గౌడ్, రెండవ బహుమతి వడ్లకొండ అశోక్ గౌడ్, మూడవ బహుమతి బూరుగు కుమార్ గౌడ్ లు అందుకున్నారు. అదే విధంగా మిగతా ఎడ్ల బండ్లకు సైతం ప్రోత్సా హక బహుమతులు అందజేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి

*మార్చి 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యగా హనుమకొండ రాయపుర ప్రధాన రహదారిపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రజలకు తాగునీరు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరదా ప్రయాణం లో జరిగిన ప్రమాదం

### ఆటో బోల్తా ,ఆరుగురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

*కారేపల్లి మార్చి 29 ప్రభాతవార్త*

సరదా ప్రయాణం లో జరిగిన ప్రమాదంతో ఆరుగురు చిన్నారులకు గాయాలైన సంఘటన సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో జమాలపల్లి గ్రామ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సింగరేణి మండలం పేరుపల్లి ఇల్లందు రహదారి మార్గంలో జమాలపల్లి వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలు కాగా ఇరువురికి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారంపేరేపల్లి గ్రానికి చెందిన వజ్జ సునీల్ (25) సరదాగా ఆరుగురు చిన్న పిల్లలను ఆటో లో కూర్చోపెట్టుకొనిపేరేపల్లి నుండి ఎల్లందు వైపు ప్రయాణం చేస్తున్నారు. అయితే మధ్యలో మరొక బాలుడుకి ఆటో నడపమని ఇవ్వగా ఆ బాలుడు ఆటో తోలుతూ ఉండగా ఒక్కసారిగా అదుపు తప్పి ఆటో బోల్తా పడింది... ఈ ప్రమాదంలో పేరేపల్లి గ్రామానికి చెందిన పులసం యశ్వంత్, అలెం స్నేహిత్, దనసరి భారత్, అలెం తేజ, అలెం చిట్టు, దనసారి ప్రవీణ్ లకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయపడిన వారిలో. పులసం యశ్వంత్, అలెం స్నేహితులను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు.

# తొర్రూరు వార్త

## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

*నరసింహుల పేట మార్చి 29 ప్రభాతవార్త*

ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోదరుడు నెలకుర్తి



పాపారెడ్డి గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలిచ్చి అధికారం చేపట్టిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేనిపక్షంలో హామీలు అమలు కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి నరసింహారెడ్డి సత్తిరెడ్డి బిక్షం రావుల శీను లింగారెడ్డి మల్లారెడ్డి లక్ష్మి ౖ వెంకన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులను ఎస్సీ రిజర్వేషన్ జాబితాలో చేర్చాలి

### చెరువు కుంటలపై గంగా పుత్రులకు హక్కు కల్పించాలి

### రాష్ట్ర కార్యదర్శులు వెంకన్న, సంపత్

*తొర్రూరు మార్చి 29 ప్రభాత వార్త*

గంగ పుత్రులను ఎస్సీ జాబితాలో చేర్చాలని గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలపై హక్కు కల్పించాలని రాష్ట్ర కార్యదర్శులు వెంకన్న, సంపత్ లు అన్నారు ఆదివారం పట్టణ కేంద్రంలోని స్థానిక తిరుమల గార్డెన్ లో ఏర్పాటుచేసిన గంగపుత్ర ఏక సంఘం నిర్మాణ సమావేశానికిపెద్దపల్లి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గంగ పుత్రులను ఎస్సీ రిజర్వేషన్ జాబితాలో చేరుస్తామని గ్రామాలలో ఉన్న చెరువు కుంటల పై హక్కు కల్పిస్తామని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని యెడల సంఘం ఆధ్వర్యంలో హక్కులను సాధించేవరకు ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు గత ప్రభుత్వాలు గంగ పుత్రులను కేవలం ఓటు బ్యాంకుగా చూసాయి తప్ప గంగ పుత్రులకు చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా మా బతుకులు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో ఏక సంఘ నిర్మాణ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది

**.ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి.**

ఏన్కూరు, మార్చి 29, ప్రభాతవార్త :

బడుగు..బలహీన వర్గాలను ఆదుకున్నది పార్టీ తెలుగుదేశం పార్టీ..ఈ పార్టీ మాకు కన్నతల్లి లాంటి వంటిది..తెలుగు వాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చే ర్చుకుంటుందని మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు కౌంస్య విగ్రహానికి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యం లో టీడీపీ మండల నాయకులు పూల మాలలు వేసి పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44వ సంవత్సరములోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆ విర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ప్రధాన సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి..స్వీట్లు పంచి పెట్టారు..ఈసందర్భం గా ఆరెం వరలక్ష్మి మాట్లాడుతూ..నందమూరి తారక రామారావు1982 మా ర్చి 29వ తేదీన తెలుగువారి ఆత్మగౌరం కోసం ఆనాడు పార్టీ స్థాపించారని ఈ నాటికి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు.తెలుగువా రి ఆత్మగౌరం..అభ్యున్నతికి కోసం..టీడీపీ పుట్టిందని ఆమె అన్నారు.సమాజ మే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని నినాదించిన ఎన్.టీ.ఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందని ఆమె అన్నారు.సినిమా రంగంలో ఎంతో బిజీ గా ఉన్నా..నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతము పాడేందుకు టీడీపీని స్థాపించారని ఆమె అన్నారు.ఎన్.టీ.రామారావు రాజకీయాలలోనే..కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని..ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆమె అన్నారు.పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకే దక్కిందని ఆమె అన్నారు.ఎన్.టి.రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు.మహిళలకు ఆస్తిలో వాటా..రెండు రూపాయలకే కిలో బియ్యం..జనతా దుస్తులు..మండలాలు ఏర్పాటు..తదితర వాటిని ఏర్పాటు చేసిన ఘనత ఎన్.టీ రామారావుకే దక్కుతుందని ఆమె అన్నారు.ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు లాంటి పథకాల వల్ల ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందారని ఆమె అన్నారు.యుగ పురుషుడు ఎన్.టీ రామారావు స్థాపించిన టీడీపీ..తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన..బడుగు..బలహీన వర్గాలకు రాజకీయంగా..సామాజికంగా గుర్తింపు వచ్చిందని ఆమె గుర్తు చేశారు.దేశానికి సంక్షేమానికి పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె పేర్కొన్నారు.దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తుందని..చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళుతు న్నామన్నారు.ప్రపంచంలో తెలుగువారిని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యముగా ముందుకు సాగుతున్నామన్నారు.టీడీపీ కార్యకర్తల పార్టీ అని ఆమె అన్నారు.ఆవిర్భావ దినోత్సవం అంటే..మన ఇంటి పండుగ అని..ఈసందర్భ ముగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆమె పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెంరామయ్య, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల,మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామ కృష్ణ,ఉపాధ్యక్షురాలు తోట గిరిజ,తోట రాధాకృష్ణ,గాదే శేషయ్య,తాళ్లూరి అ ప్పారావు,వేముల రమేష్ బాబు,జుజ్జురి శ్రీనివాసరావు,కోపెల రామారావు, మాదినేని అశోక్, ప్రతాపనేని భాస్కర్,బరపాటి శ్రీనివాసరావు,గవిని మధు సూదన్ రావు,నరసింహారావు తన్నీరు వెంకటరావు,రాయల నరసింహారావు,నవీన్,వేణు,ప్రతాపనేని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశాన్నంటినా నిమ్మకాయలు ధరలు. ఒక్కసారిగా పెరిగిన రేట్లు.

## ఒక్క నిమ్మకాయ రూ.ఏడు పైమాటే. వేసవి నేపథ్యంలో పెరిగిన వినియోగం.

**ప్రస్తుతం వేసవి ఎండలు పెరిగిపోతున్నాయి.**

ఏన్కూరు, మార్చి 29, ప్రభాతవార్త :

నిమ్మకాయ ధరలు భారీగా పెరిగాయి..వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేప థ్యంలో నిమ్మకాయల వినియోగం పెరిగింది.సూర్యుడు సైతం తెల్లవారగానే తమ ప్రతాపాన్ని మొదలు పెడుతున్నాడు..ఎండలు మండిపోతుండడంతో చెమటల రూపంలో శరీరములోని నీళ్లు..చెమటల రూపంలో కారిపోతున్నా యి..దీంతో చల్లటి పానీయం తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.నిమ్మరసం తాగితే శరీరం చల్లబడుతుందనే నమ్మకముతో వేసవి కాలంలో ఒక్కసారిగా వినియోగం పెరిగిపోయింది.ఈ నేపథ్యంలో ధరలు ఆకాశాన్నంటాయి..ప్రస్తు తం మార్కెట్లో డిమాండ్ కు సరిపడే విధంగా నిమ్మకాయలు సరఫరా లేకపో వడంతో ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ఒక్క నిమ్మకాయ ఏడు రూపా యల పైనే పలుకుతోంది..పెద్ద నిమ్మకాయలకు ఇంకాస్త ధర పెంచి అమ్మకాలు చేస్తున్నారు..ధర పెరిగినా వినియోగం మాత్రం తగ్గడం లేదు..వేసవికాలంలో శరీరంలోని వేడిని తగ్గించేందుకు నిమ్మకాయ ఎంతగానో మేలు చేస్తుంది.అం దుకే ప్రజలు తమఇంట్లో..బయట నిమ్మరసం తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నా రు.మిగతా సీజన్లతో పోలిస్తే..వేసవి కాలంలో నిమ్మకాయ అత్యంత అవస రం..పిల్లలను మొదలుకొని పెద్దవాళ్ల వరకు ఎక్కువ శాతం మంది నిమ్మరసం తాగేందుకు ఇష్టపడతారు.ప్రస్తుతం వేసవి ఎండలు పెరిగిపోతున్నాయి..ఉద యం 9:00 గంటలకే ఎండల తీవ్రత పెరిగింది.సాయంత్రం వరకు ఎండ ప్రభా వం ఉంటుంది.ఈ నేపథ్యంలో నిమ్మకాయల వినియోగం పెరిగింది.దీంతో ధర ఒక్కసారిగా పెరిగిపోయింది.ప్రస్తుతం మార్కెట్లో ఒక్క నిమ్మకాయ ధర.ఏడు రూపాయల పై మాటే..నిమ్మకాయలో రసం ఉన్న..లేకున్నా ధర మాత్రంతగ్గిం చడం లేదు.ఇంకాస్త పెద్ద కాయలు మాత్రం మరింత ధర పెంచి అమ్మకాలు చే స్తున్నారు.వేసవి కాలం నేపథ్యంలో వినియోగం పెరిగిపోయింది.పెరిగిన డి మాండ్ కు అనుగుణంగా నిమ్మకాయలు సరఫరా జరగడం లేదు.మార్కెట్ కు తక్కువగా వస్తుండడంతో పాటు..ధర ఎక్కువగా ఉండడంతో చాలా మం ది నిమ్మకాయలు అమ్మేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.అమ్మకాలు పెరి గిపోతుండడంతో చాలా మంది 20 రూపాయలకి మూడు కాయలు అమ్ము తున్నారు.ఇదేమని ప్రశ్నిస్తే ధరలు పెరిగి పోయాయని తేల్చి చెబుతున్నారు. కొందరు కూరగాయల విక్రయదారులు ఇష్టం ఉంటే..తీసుకోండి..లేకుంటే లే దని తేల్చి చెబుతున్నారు.

**నిమ్మ కాయలతో ఉపయోగం ఎక్కువే..**

నిమ్మకాయలతో ఉపయోగాలు ఎక్కువగా ఉండటంతో అది లేకుండా ఉండే పరిస్థితులు లేవు.నిమ్మరసం తాగడం ద్వారా..ఎన్నో ప్రయోజనాలు ఉండటం తో ప్రజలు అన్ని సీజన్లలో వీటిని వినియోగిస్తున్నారు.విటమిన్..సి..అంది స్తుంది..రోగ నిరోధక శక్తిని పెంచుతుంది..జీర్ణ క్రియను మెరుగుపరచడంతో పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా..బరువు నియంత్రణలో ఉం టుంది.ముఖ్యంగా చర్మ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతుందని ప్రజలు నమ్ముతారు..ప్రతిరోజు ఉదయం నిమ్మరసం తీసుకోవడం ద్వారా శరీరంలోని కొవ్వును తగ్గిస్తుంది.కిడ్నీలో రాళ్లను నివారిస్తుంది..నిమ్మరసంతో చాలా ఉపయోగాలు ఉండటంతో ఏ సీజన్లో నైనా దీనిని వినియోగిస్తున్నారు.చాలా మంది నిమ్మరసం కూరల్లో కూడా రసాన్ని పిండుకొని తినేందుకు ఆసక్తి చూపిస్తారు.నిమ్మకాయ లేకుండా ముద్ద నోట్లో పెట్టని వాళ్లు చాలామంది ఉన్నారు.వేసవికాలంలో మాత్రం వినియోగం రెట్టింపు అయింది.డిమాండ్ కు సరిపడే వి ధంగా సరఫరా జరగడం లేదు..వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ లబ్ది పొందేలా చర్యలు తీసుకుంటున్నారు.నిమ్మ రైతులు..ఇటు వినియోగదారుల కు ప్రయోజనం లేకుండా తక్కువగా ఉన్న..మధ్య వ్యాపారులకు మాత్రం దం డిగా ఆదాయాన్ని సమకూర్చి పెడుతుంది.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్ క్రైమ్,మార్చి29,ప్రభాతవార్త:

ఐపీఎల్ మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీస్‌శాఖ గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బెట్టింగ్ చట్టవిరుద్ధమని బెట్టింగ్ నిర్వహించే వారితో పాటు పాల్గొనే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్‌మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా జరిగే బెట్టింగ్‌లపై కూడా నిఘా ఉంటుందని, ప్రత్యేక బృందాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారం పోలీసులకు ఎంతో అవసరం అన్నారు.



# బ్రైన్‌డీ మాథమెటిక్స్ పోటీల్లో మానుకోట విద్యార్థి ప్రతిభ

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి29,ప్రభాతవార్త:

హైద్రాబాద్‌లో నిర్వహించిన బ్రైన్‌డీ మాథమెటిక్స్ రాష్ట్రస్థాయి




చాంపియన్ షీప్ పోటీల్లో మహబూబాబాద్ జిల్లా విద్యార్థి ప్రతిభ కనబర్చి చాంపియన్‌షీప్‌ను సాదించాడు. వివరాల్లోకి వెళితె పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన నాల్గవ తరగతి విద్యార్థి మహ్మద్ హాజీర సాదియా తన ప్రతిభతో గ్రాండ్ చాంపియన్ షిప్ ట్రోఫీని గెల్చుకుంది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం, అద్యాపక బృందం ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో హర్ష, మహ్మద్ ఫజల్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలలో చదరంగం పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

స్థానిక భగత్‌నగర్ సిద్ధార్థ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన చదరంగం పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చదరంగం ఆట విద్యా ర్థుల మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుందని, ఇది ఏకాగ్రతను పెంచడమే కాకుండా నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి మేధో క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. కరీంనగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చదరంగంలో రాణిస్తున్నారని, అలాంటి ప్రతిభను వెలికితీయడంలో స్థానిక అకాడమీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్‌లను అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి

మార్చి 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆదివారం జిపిఎస్ పోచంపల్లి వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాధిక ఆధ్వర్యంలో ఆరవ రోజు 50 మంది విద్యార్థులు ఇంటింటికి తిరుగుతూ అక్కడ గల సౌకర్యాలు సమస్యలపై సర్వే నిర్వహించారు. మురికివాడలో నివసిస్తున్న వారి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. వారి పిల్లలకు విద్య ఎంత అవసరం వివరించారు. ఈ సందర్భంగా మురికివాడల్లోని పిల్లలకు చదువు చెప్పారు. పాఠశాలలకు వెళ్లాలని ఉండి వెళ్ళలేని పిల్లల వివరాలు సేకరించారు. వారికి తప్పకుండా పాఠశాలలో ప్రవేశం కల్పించేలా ప్రయత్నిస్తామని చెప్పారు. విద్యార్థుల సేవా దృక్పథాన్ని



ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ప్రశంసించారు. కార్యక్రమంలో పూర్ణిమ, సౌమ్య, పూజ, శ్రీశ్వేత, శ్రీవిద్య, సోని తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దొంగల సంచారం ప్రజలకు పోలీసుల అప్రమత్తత సూచన

ధర్మసాగర్ మార్చి 29( ప్రభాతవార్త ):



ధర్మసాగర్ మండల ప్రజలకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీధర్ రావు ఆదివారం పత్రికా ముఖంగా కీలక హెచ్చరిక ప్రకటన జారీ చేశారు.గత 2 రోజులుగా వరంగల్ నగర పరిసర ప్రాంతాల్లో బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలు సంచరిస్తున్నట్లు సమాచారం అందిందని ఈ నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రత్యేకంగా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని,అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గమనించాలని తెలిపారు.ఎవరైనా అనుమానితులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.పోలీసులు గస్తీ చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు పేర్కొంటూ,ప్రజలు సహకరిస్తే ఇలాంటి నేరాలను అరికట్టడం సులభమవుతుందని తెలిపారు.

## బి ఆర్ ఎస్ 200 కోట్ల దోపిడీపై సి బి ఐ, సి ఐ డి దర్యాప్తు ,నాయిని డిమాండ్

దొంగే దొంగ అనడం సిగ్గుచేటు .. ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు.. ఆరోపణ తప్పైతే రాజీనామా చేస్తా అని సవాల్ విసిరిన ఎమ్మెల్యే నాయిని.

.హన్మకొండ బ్యూరో: మార్చి 29.ప్రభాతవార్త.

తెలంగాణ అసెంబ్లీలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పాలనలో వేల కోట్ల అవినీతి చేసిన వారు ఇప్పుడు దొంగలే దొంగ అని ఆరోపించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.బీ ఆర్ ఎస్ నాయకులు సుమారు 200 కోట్ల అక్రమ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించిన ఆయన, ఈ వ్యవహారంపై వెంటనే సి బి ఐ, సి ఐ డి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ అవసరమని స్పష్టం చేశారు.తాను చేసిన ఆరోపణలు తప్పని నిరూపితమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని నాయిని



రాజేందర్ రెడ్డి ప్రకటించారు. అదే విధంగా కేటీఆర్, హరీష్ రావు కూడా రాజీనామాకు సిద్ధమా అని ప్రశ్నిస్తూ సవాల్ విసిరారు.హనుమకొండలో పార్క్ భూమిని ఆక్రమించి పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకున్నారనే ఆరోపణలను ప్రస్తావిస్తూ, దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.తన రాజీనామా లేఖను నేరుగా స్పీకర్ కు పంపిస్తున్నానని తెలిపారు. ప్రతిపక్షాలకు ధైర్యం ఉంటే తమపై వచ్చిన ఆరోపణలు తప్పని నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ధర్మసాగర్, మార్చి 29 (ప్రభాతవార్త):



తెలంగాణ అసెంబ్లీలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని ఖండిస్తూ ధర్మసాగర్‌లో కాంగ్రెస్ నాయకులు అమరవీరుల స్తూపం వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రవర్తనను ఖండిస్తూ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ ఘటన మరింత తీవ్రమని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా నిజాయితీగా సేవలందిస్తున్న కడియం శ్రీహరిని అవమానించడం తప్పని, రాజకీయాల్లో హుందాతనం అవసరమని అన్నారు. కౌశిక్ రెడ్డి గూండాగిరి భాష వాడుతున్నారని విమర్శిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, సర్పంచ్‌లు మాచర్ల జ్యోతి ఏలియా, తోట నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పెసరు రమేష్, మునీగాల యాకూబ్, యాదకుమార్, కూనూరు రాజు, రావుల వెంకటరెడ్డి, జాలిగెపు దుర్గయ్య, నక్క పౌలు, బొడ్డు లెనిన్, పుట్ట ప్రదీప్, పొలుమారి రణధీర్, మహిళా నాయకులు జాలిగపు లక్షి ్మ, మొట్టె యామిని తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

హన్మకొండ బ్యూరో.మార్చి 29. ప్రభాతవార్త.





వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి, విశిదీదిలి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత శిఖరాలకు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కూడా ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. బీటెక్ చదివిన వారికంటే పాలిటెక్నిక్ చదివిన వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండి, త్వరగా ఉపాధి అవకాశాలు లభించి స్థిరపడతారని చెప్పారు.రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మళ్లీ పూర్వ విద్యార్థులందరూ రావాలని ఆకాంక్షి ంచారు.తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, తన తండ్రి పాలిటెక్నిక్ చదివి ఉన్నత ఉద్యోగం సాధించారని, ఆ ప్రేరణతోనే తాను కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.స్కిల్ ఉంటే అవకాశాలు అపారం..విశిదీదిలి సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యకు గొప్ప ప్రాధాన్యం ఉందన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని, నైపుణ్యమే విజయానికి మూలమని పేర్కొన్నారు. తి। మనుషులను భర్తీ చేయదని, కొత్త సాంకేతికతలను నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేకపూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఉన్నత హోదాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులుచిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందింది. వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తెచ్చారు.బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎచ్సీ ఎల్, డీఆర్‌డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.చరిత్ర – అభివృద్ధి పథంఈ కళాశాల ప్రారంభదశలో అజంజాహి మిల్లు ప్రాంగణంలోని ఒక షెడ్డులో 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో ప్రారంభమైంది. 1955 జూలై 10న 16 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన జరిగింది.ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 199596లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభమై, తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి.జ్ఞాపకాల సందడి..20 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి అల్లర్లు, గురువులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నేళ్ల తర్వాత స్నేహితులను కలవడం మరపురాని అనుభూతిగా భావించి ఆనందం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో మళ్లీ కూర్చొని ఉత్సాహంగా గడిపారు. తమ కాలేజ్‌ను "అమ్మ"గా భావిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమం కన్నులపండువగా సాగింది. కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ 2 డిపో లో ఎలక్ట్రికల్ బస్సు దగ్ధం

### బ్యాటరీ డామేజ్ అయి బస్సులో తీవ్రమైన మంటలుమంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

మార్చి 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ 2 డిపోలో ఆదివారం తెల్లవారుజామున ఎలక్ట్రికల్ బస్సు బ్యాటరీ లో నుండి తీవ్రమైన మంటలు వచ్చాయి. బస్సు ను ఛార్జింగ్ పెట్టి వాషింగ్ కొరకు తీసుకెళుతున్న క్రమంలో బ్యాటరీ డామేజ్ అయి బ్యాటరీ నుండి మంటలు వచ్చాయని డిపో మేనేజర్ రవిచందర్ తెలియజేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలు అదుపు చేశారు అని అన్నారు. అయితే బస్సు సుమారు 70 శాతం దగ్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో అక్కడున్న ఆర్టీసీ సిబ్బందికి ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఎలక్ట్రికల్ బస్సుల మేనేజర్ యువతేజ ప్రభాతవార్తకు తెలియజేశారు.

